

# ప్రజాపాలనలో 1.72 లక్షల దరఖాస్తులు




16లో... ధరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన కలెక్టర్

నల్లగొండ
# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 04, జనవరి 2024 16 పేజీలు

# పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు



2 లో..

- కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- అల్పాహారం అందించేందుకు ఆదేశాలు
- అభ్యాస దీపికల పంపిణీకి చర్యలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రభుత్వం పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించడంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈసారి ఏడు పేపర్లను నిర్వహించేందుకు ఎస్ఎస్‌సి బోర్డు టైం టేబుల్‌ను నిర్ణయించిన సంగతి తెలిసిందే. పరీక్షల సమయం సమీపిస్తుండడంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సిలబస్‌ను పూర్తి గావించి రివిజన్ చేస్తున్నారు. స్లిప్ టెస్ట్‌లను నిర్వహిస్తూ విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా కొనసాగడంతో సిలబస్‌ను కూడా అనుకున్న సమయానికి పూర్తిగావించారు. మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఫిబ్రవరిలో మొదటి, రెండవ ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. సిలబస్ పూర్తికావడంతో నిత్యం పరీక్షలను నిర్వహిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

## సెంటిమెంట్‌తో రాజకీయం చేస్తున్న బిజెపి




3లో...

- ఎన్నికల వేళ తెరపైకి రామమందిరం
- మోదీని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం
- సిపిఎం జిల్లా సమావేశంలో జూలకంటి

**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:** సెంటిమెంట్ పేరుతో బిజెపి రాజకీయం చేసి లబ్ది పొందాలని చూస్తుందని పార్లమెంట్ ఎన్నికలవేళ అయోధ్యలోని రామమందిరాన్ని తెరపైకి తీసుకొచ్చారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు.




16లో...

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

కట్టంగూర్, ప్రభాతవార్త: ప్రజాపాలనలో అభయహస్తం గ్యారంటీలు దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ది పొందేలా అమలు చేస్తామని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లిలో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



16లో...

- అర్హులైన ప్రతి కుటుంబానికీ ఆరు గ్యారంటీల ఆభయాహస్తం అమలు
- త్వరలోనే రోడ్లు,లిఫ్టు పనులను మొదలు పెడుతాం
- కోదండపురం శ్రీవెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు
- మండలాన్ని ఆదర్శమండలంగా తీర్చిద్దిదుతా
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

# పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలోనే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. నవంబర్ మొదటి వారంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ముందుగా రోజు పాఠశాల సమయం ప్రారంభానికి ముందు గంట సేపు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ మొదటి వారంలో రెండు పూటలా ప్రత్యేక తరగతులు కొనసాగిసు _న్నారు. సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తరువాత మరో గంట సేపు తరగతులు కొనసాగుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో 175 ఉన్నత పాఠశాలలు, 18 కెజిబివిలు, 9 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాను అగ్రభాగంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు, అధికారులు కృషి చేస్తున్నారు. ఈ నేపధ్యంలో ప్రత్యేక తరగతుల్లో భాగంగా అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతుల్లో భాగంగా విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో 4157 మ ంది విద్యార్థులు కెజిబివిల్లో 606, మోడల్ స్కూళ్లలో 815 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారు. కెజిబివి, మోడల్ స్కూళ్లలో నిత్యం అల్పాహారం అందిస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మాత్రం కేవలం ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో మాత్రమే అల్పాహారం అందిస్తారు. ఇదిలా ఉండగా ఉత్తమ ఫలితాల సాధనలో భాగంగా అభ్యాస దీపికలను కూడా అధికారులు అందుబాటులో ఉంచారు. గత కొంత కాలంగా 100 శాతం ఫలితాలు సాధించే లక్ష్యంగా అభ్యాస దీపికలను అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఎస్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో సబ్జెక్టు నిపుణులతో అభా ్యస దీపికలను తయారు చేయించారు. సాంఘిక శాస్త్రం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, గణిత శాస్త్రాలకు సంబంధించిన అభ్యాస దీపికలను విద్యార్థులకు అందజేసేందుకు అధికారులు సిద్ధం చేశారు. పలు పాఠశాలల్లో పంపిణీ కూడా చేస్తున్నారు. ఈ అభ్యాస దీపికలను ఆంగ్లం, ఉర్దూ, తెలుగు మాధ్యమాల్లో ముద్రించి పంపిణీ చేస్తున్నారు. వివిధ రూపాల్లో ప్రశ్నలు, జవాబులను రూపొందించి అభ్యాస దీపికలను తయారు చేశారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ అభ్యాస దీపికలు ఎంతగానో దోహదపడనున్నాయి. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల విషయంలో ప్రత్యేక చొరవ చూపుతూ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేస్తూ ప్రోత్సహిస్తుంది. దీంతో వెనుకబడిన విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. కాగా 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం 11 పేపర్లను ఆరు పేపర్లకు కుదించిన సంగతి తెలిసిందే. ఒకటే రోజు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలను వెంట వెంటనే నిర్వహించారు. దీంతో విద్యార్థులు నష్టపోయారు. ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఈ క్రమంలో దూర దృష్టితో అధికారులు ఆలోచించి సామాన్యశాస్త్రం పేపర్‌ను రెండు రోజులు వేర్వేరుగా నిర్వహించాలని నిర్ణయించడంతో ఈ విద్యా సంవత్సరం ఏడు పేపర్లతో పరీక్షలు నిర్వహించేందుకు బోర్డు అధికారులు సమాయాత్తమవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక వైపు ఉపాధ్యాయులు, మరో వైపు విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతూ ఆశించిన ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగుతున్నారు.

## అప్పుడు గ్రామ సభలో ఎంపీటీసీకి అవమానం, ఇప్పుడు ప్రజాపాలనలో సర్పంచ్‌కి గౌరవం

ఇప్పుడు ప్రజాపాలనలో సర్పంచ్‌కి గౌరవం

సమస్యలు విన్నవిస్తున్న ఎంపీటీసీపై అప్పటి మంత్రి అసహనం

సమస్యలు చెప్పాలంటూ సర్పంచ్‌ని ప్రస్తుతం కోరిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

వ్యత్యాసాలపై రేణిగుంట గ్రామ ప్రజల్లో తీవ్ర చర్చ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో బుధవారం జరిగిన ప్రజాపాలన ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా గత గ్రామసభ ప్రస్తుత ప్రజాపాలనలో జరిగిన సంఘటనపై ప్రజల్లో త్రీవ చర్చ జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేణిగుంట గ్రామంలో జరిగిన గ్రామసభలో అప్పటి పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొనగా సమస్యలు విన్నవిస్తున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్‌పై అసహనం వ్యక్తం చేస్తూ అవమాన పరిచారు. కాగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బుధవారం జరిగిన ప్రజా పాలన సభలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచి బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డిని పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య సమస్యలు విన్నవించాలని కోరారు. అండర్ డ్రైనేజీ, బ్రిడ్జ్ రోడ్ల నిర్మాణము ఇతర సమస్యలన్నింటిని అంచలంచలుగా పరిష్కారిస్తామని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రస్తుత ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యల మధ్య వ్యత్యాసాన్ని ప్రజల సమక్షంలోనే ఎంపీటీసీ సర్పంచులకు జరిగిన అవమానం, గౌరవాల పట్ల చర్చించుకున్నారు.

## అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 12వ వార్డులో ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ప్రజల వద్ద నుండి సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి యాదగిరిగుట్ట పట్టణం అభివృద్ధి చేస్తామని తెలిపారు. అట్టడుగు వర్గాల వారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ సుధ హేమేందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బబ్బురి మైనిక శ్రీధర్, రాజు, అధికారులు, స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ అజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులు 1 లక్ష 72 వేలు

- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు

నేరేడుచర్లటౌన్ జనవరి 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ్రంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లాలో బుధవారం నాటికి దరఖాస్తులు 1 లక్ష 72 వేలు వచా ్చయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు.నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 11వవార్డులోగల గ్రంధాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా ్లడుతూ ప్రజాపాలనకు ప్రజల నుంచి మంచి స్పందన ఉందని తెలిపారు. గ్రామసభ జరుగుతున్న ప్రాంతాలలో దరఖాస్తులు ఇవ్వలేనివారు, రేషన్‌కార్డులేనివారు ఆ తర్వాత అందజేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ రిజిస్టర్‌ను, అందులో నమోదు చేసిన పేర్లను, వివరాలను పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకొనే విషయంలో అభయహస్తం పథకం లబ్దిదారు ల సమస్యలు ఆయన దృష్టికి తేగా వాటిని గురించిన సమస్యలు పరిష్కారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సురగి సైదులు, ఎంపిడివో శంకరయ్య, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ బచ ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, జితేందర్‌రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు,తాళ్ల సురేష్‌రెడ్డి, కుంకు శ్రీనివాస్, రాచకొండ అజయ్, గజ్జల కోటేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## నెహ్రూ కప్ క్రికెట్ పోటీల్లో పాల్వంచ ఖమ్మం జట్లు గెలుపు



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్ళూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో చేజింగ్ లెవెన్ పాల్వంచ జట్టు, మాస్టర్స్ లెవెన్ ఖమ్మం జట్టు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేశారు. ఈ జట్టులోని రాజు 42 బంతుల్లో 55 పరుగులు, కార్తీక 28 బంతుల్లో 25 పరుగులు చేశారు. 152 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాంటింగ్ ప్రారంభించిన భద్రాచలం క్రికెట్ అసోసియేషన్ (బీసీఏ) జట్టు 19.4 ఓవర్లు ఆడి 125 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. బీసీఏ జట్టులోని లలిత్ సుకుమార్ (లల్లూ) 23 బంతుల్లో 27 పరుగులు చేశారు. చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టులోని ప్రవీణ్‌కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వైద్యుడు రమేష్‌చంద్ర, పట్టణ ఎస్సై మధుప్రసాద్‌లు అందజేశారు.

మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్‌లో మాస్టర్స్ లెవెన్ ఖమ్మం జట్టు సన్ స్టార్స్ మణుగూరు లెవెన్ జట్టుపై 79 పరుగుల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మాస్టర్ లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేశారు. ఈ జట్టులోని ఇమ్రాన్ 35 బంతుల్లో 52 పరుగలు, సూర్య 22 బంతుల్లో 31 పరుగులు చేశారు. 165 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన సన్ స్టార్స్ జట్టు కేవలం 85 పరుగులకు ఆలౌట్ అయ్యారు. మాస్టర్స్ లెవెన్ జట్టులోని టీవీఎస్ నారాయణతేజ 2.5 ఓవర్లలో కేవలం 9 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ మ్యాచ్‌గా ఎంపిక చేశారు. ఈ అవార్డును టీఎన్‌జీవో అధ్యక్షుడు డెక్క నరసింహారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకుడు తోటమళ్ళ బాలయోగి, టోర్నమెంట్ గౌరవ సలహాదారుడు ఎస్కె అజీమ్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్కె సలీం, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుమ్ములూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం, బాలమురళీ కృష్ణ, చందు, గోపి, పీ.తిరుమలరావు, సీతారామరాజు, ఎం.డీ.పాషా, సుంకర శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.1,51,27,386

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థా నంలోని హుండీలను బుధ వారం దేవస్థాన కార్యనిర్వ హణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో తెరిచి దేవస్థాన అధికారుల లెక్కించారు. ఈ సందర్భంగా ఎల్.రమాదేవి మాట్లాడుతూ .. భద్రాద్రి రామయ్య 42 రోజుల హుండీ ఆదాయం రూ.1,51,27,386లు సమకూరిందని, చివరిగా ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని 22.11.2023న లెక్కించడం జరిగిందని వెల్లడించారు. వచ్చిన ఆదాయంలో యూ.ఎస్ డాలర్‌లు 352, మలేసియా -71 రింగ్స్, ఇండోనేషియా -1,10,000 రూపాయి, కతర్ -100 రియబ్, యూఏఈ 125 ధిరమ్స్, ఒమాన్ 200 బైసా, నేపాల్ 10 రూపీస్, యూకే -10 యూరో, థాయిలాండ్ -20 బాట్స్ సమకూరగా, బంగారు 92 గ్రాములు, వెండి మొత్తం 1.5 కేజీల, పాత రూ.2వేల నోట్లు 8 సమకూరినట్లు తెలియజేశారు.

## మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే కృషి

ఆలేరు ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల మహిళలను బానిసత్వం నుంచి కాపాడిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలె అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో సావిత్రిబాయి జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల



విద్యకు విశేష కృషిచేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు, ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, కమ్మంపల్లి రాజు, పిక్క గణేష్, గ్యాదపాక దీప తదితరులు పాల్గొన్నారు.

# ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సర క్యాలెండర్‌ను జనవరి 3, 2024 రోజున హనుమకొండ బాలసముద్రంలోని ఆరె సంఘం భవనంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరె సంక్షేమ సంఘం గౌరవ రాష్ట్ర అధ్యక్షులు గార్లు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలేరావు మనోహర్‌రావు, అద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్‌రావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాటే చిరంజీవి హాజరై ఆవిష్కరణ అనంతరం నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కమిటీ క్యాలెండర్ ముద్రించి జిల్లాలోని ప్రతి ఆరె కుటుంబానికి అందించడం గొప్ప విషయమని అందుకు జిల్లా కమిటీని అభినందిస్తున్నామన్నారు. కుల సంఘం పార్టీలకు అతీతంగా అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులతో అవసరమైన పనులు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఆరె సంక్షేమ సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మరింత బలోపేతం చేయాలని, అందుకు అవసరమైన నిధుల సేకరణ మార్గాలు అన్వేషించాలని సూచించారు. కుల సంఘం అభివృద్ధికి తాను ఏళ్ల వేళల సమయం కేటాయిస్తానని అన్నారు. చెట్టుపల్లి శావాజీ మాట్లాడుతూ క్యాలెండర్ అనేది ఆరె కులస్తులకు ఏకం చేయడానికి ఒక మార్గమని అన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఓబీసీ సమస్య కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నామన్నారు.



ఎన్సీబీసీ కమీషన్‌తో విచారణ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు హింగె శివాజీ, కమిటీ సభ్యులు కొల్లూరి కండేరావు, పేర్వాల లింగమూర్తి, వాడికారి బాబురావు, కుడ్లె మనోహర్‌రావు, లోనే దీపక్, జి. గురుజాల నిరంజన్‌రావు, సిందె చందర్‌రావు, సుకినే సుధాకర్, హింగె భాస్కర్, అంబీరు శ్రీనివాస్, వాడికారి లక్ష్మణరావు, సిరిసె చందర్‌రావు, మండల అధ్యక్షులు కదం రాములు, కుడుతాడి రాజు, అడగాని శివకోటి, లోకటి నగేష్, బాదరగాని రాకేష్, దౌత్బాజి అంజాజి, సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే

*నల్లగొండ అర్బన్, జనవరి 03,ప్రభాతవార్త:*

మహిళా విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ తెలిపారు. బుధవారం కవి, రచయిత్రి సంఘ సంస్కరణ సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని బిసి సంక్షేమ సంఘం మహిళ, ఉద్యోగ,యువజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గడియారం సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మహిళల కోసం 1848 సంవత్సరంలో ప్రత్యేకమైన పాఠశాలలు ఏర్పాటు చేసి, వారికి విద్య బోధన చేసిందన్నారు. అసహాయులకు ఆసరా కల్పించిందని, జీవితాన్ని మహిళల కోసం బడుగు, బలహీన వర్గాల కోసం సేవ చేస్తూ ప్రాణత్యాగం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు సింగం లక్ష్మి, సెక్రటరీ చింతపల్లి సదాలక్ష్మి, శంకర్‌దుర్గ, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, యువజన సంఘం అధ్యక్షులు మునాస ప్రసన్న కుమార్, కె. పర్వతాలు, గుండు వెంకటేశ్వర్లు, పాలడుగు నాగార్జున, పందుల సైదులు గౌడ్, బత్తుల శ్రీనివాస్, ఊట్కూరి గిరి, కారింగ్ లలిత, వల కీర్తి శ్రీనివాస్, మల్లేబోయిన సతీష్ యాదవ్, కొప్పుయాదయ్య గౌడ్, కొప్పు మహేష్, పగిళ్ల కృష్ణ, గడ్డం దశరథ కొద్దిగా సుమలత స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

*చిట్యాల, జనవరి 03, ప్రభాతవార్త:*

ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడుతూ ప్రజలకు ప్రతి సంక్షేమ పథకాలు అందించేలా అధికారులు అందుబాటులో ఉంటూ, మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మండల పరిషత్ ఆఫీసర్స్ జిల్లాకు ఒక రోల్ మోడల్‌గా పనిచేశారని గుర్తు చేశారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాననితెలిపారు. ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తొలి ప్రధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులకు స్వేచ్ఛగా విధులు నిర్వహించాలనేదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. గత ప్రభుత్వంలో నిధులులేవు, టెండర్‌లు లేవు, శిలాఫలకాలు మాత్రం ఉన్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే గెలుపొందిన తర్వాత మొదటి సారిగా




సమావేశంకి హాజరైన సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయి అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి,ఎంపిడిఓ లాజరస్, వైస్ ఎంపిపి మర్ల అలివేలు రాంరెడ్డి, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పరామర్శ

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 3:*

నల్లగొండ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మృతి చెందడంతో బుధవారం మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి యాదగిరి నివాసంలో అయనను పరామర్శించారు. ఈసందర్భంగా రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఎంపీపీలు అంగోతు భగవాన్‌నాయక్, నరేందం రెడ్డి, సుమతి పురుషోత్తం, చెన్ను సుందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు యడవల్లి మహేందర్‌రెడ్డి, కెవీ రామారావు, అల్లి పెద్దిరాజు, నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, వడేన్ల సతీష్‌రెడ్డి, చాపల సైదులు, సురభి రాంబాబు, పోలే దేవిడ్, వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి అంజనేయులు, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, బండి రమేష్, రావులపాటి ఎల్లయ్య, బుర్రి మొగులయ్య, నల్ల బాలు, గడ్డం సోము, హుస్సేన్, రెడ్డిపల్లి జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 3:*



మహిళా విద్యాభివృద్ధి కోసం సామాజిక దురాచాలను నిర్మూలించేందుకు తాడిత పీడిత ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అణగారిని వర్గాల ప్రజల్లో అత్మగౌరవం అత్మవిశ్వాసం పెంపొందించేందుకు విద్య అవసరమని అణగారిని వర్గాల మహిళల కోసం అనేక పాఠవాలలు నెలకొల్పిన సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకమని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, యాదగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆర్యవైశ్యుల సన్మానం

*చిట్యాల, జనవరి 03, ప్రభాతవార్త:*



ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెడిశెట్టి ఉమాశంకర్ ఆధ్వర్యంలో పలువురు ఆర్యవైశ్యులు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను నకిరేకల్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మేడిశెట్టి ఉమాశంకర్, గజ్జల భాస్కర్, మిర్యాల జగన్నాథం, సత్య నారాయణ, కలకుంట్ల రవి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రంగా కోటిలింగం, ప్రొద్దుటూరు జయశంకర్, రంగా వీరయ్య, ఉప్పల విజయ్ కుమార్, ఇమ్మడి వెంకన్న, కంచర్ల ఈశ్వరయ్య, కాచం రమేష్, ప్రొద్దుటూరు రాజా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి దివిస్ కృషి

## సర్పంచి పాలెం మాధవి మల్లేష్‌గౌడ్

*చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త:*




విద్యాభివృద్ధికి దివిస్ చేస్తున్న కృషి అభినందనీయమని ఏపూర్ గ్రామ సర్పంచి పాలెం మాధవి మల్లేష్‌గౌడ్ అన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల పేరేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. వైద్యుడు డా. జయంత్ కుమార్ విద్యార్థులకు దివిస్ యాజమాన్యం సమకూర్చిన స్కూల్ బ్యాగులను, పాదరక్షలను ఆమె పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దివిస్ సిఎస్ఆర్ ఇంచార్జి వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ప్రజావాణికి విశేష స్పందన

## కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

*అనంతగిరి, జనవరి 3 ప్రభాతవార్త*

ప్రజాప్రతినిధులను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుగుల గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శాంతినగర్ గ్రామ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి కావాలనే ప్రభుత్వంపై పని గట్టుకుని విమర్శలు గుప్పిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మండల వ్యాప్తంగా ప్రజాపాలనకు విశేష స్పందన లభిస్తుందని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజాపాలన ధరఖాస్తు పత్రాలు అధికారులు అందజేస్తున్నారని వారు గుర్తు చేశారు. ధరఖాస్తు పత్రాలు పూర్తి స్థాయిలో అందలేదని, ప్రోటోకాల్ పాటించలేదని ఆయన పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని, వారి విమర్శలు అర్ధరహితమన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాక ముందే కావాలని వారు ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వగ్రామంలో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు మాత్రమే ఈ విమర్శలు చేస్తున్నారని వారు ఆరోపించారు.



ప్రజల వద్దకు పాలన అందించేందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఇది ముమ్మాటికీ ప్రజల ప్రభుత్వమని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి పాలన అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ప్రతిపక్ష నాయకులు సలహాలు, సూచనలు ఇచ్చి ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేసేందుకు సహకరించాలన్నారు.

## వాయిలసింగారంలో ప్రజాపాలనను ప్రారంభించిన ఎంపిపి

*అనంతగిరి, జనవరి 3 ప్రభాతవార్త*


మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల సంద ర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా అభయహస్తం పేరుతో గా ్యరెంటీలకు అర్హులైన ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరిస్తుం దన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం ప్రజల ను ండి ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించారు.



ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపివో, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండి బలరాంకు శుభాకాంక్షలు తెలిపిన స్థానిక నాయకులు

*కోదాడ రూరల్, జనవరి 3 ప్రభాతవార్త*



సింగరేణి సంస్థలో గత కొన్ని సంవత్సరాల నుండి ఫైనాన్స్ అండ్ పర్సనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఎన్నో సామాజిక సంక్షేమ కార్య క్రమాలను చేపడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు చేయూతనిస్తూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన జాతుల కొరకు నిరంతరం శ్రమిస్తూ సింగరేణిలో ఎన్నో నూతన సంస్కరణలు తెచ్చి ఉద్యోగులు, సంస్థకు తన వంతు సేవలందిస్తూ పర్యావరణ ప్రేమికుడిగా తన వంతు బాధ్యతగా 25 వేల మొక్కలను నాటించి సింగరేణి సిఎండిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్. బలరాంను బుధవారం కోదాడ పట్టణానికి చెందిన నాయకులు దాసరి జయసూర్య, గుండెపంగు రమేష్, పోలె సత్యబాబులు హైద్రాబాద్ సింగరేణి భవన్‌లో మర్యాదపూర ్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు మునగాలలో ప్రజాపాలన గ్రామసభ

*మునగాల, జనవరి 3 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మునగాల గ్రామంలో నేడు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయితీ కార్యదర్శి శ్వేత, గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్‌లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 కౌంటర్లు, రైతు వేదికలో ఆరు కౌంటర్లు, గ్రామపంచాయితీ కార్యాలయంలో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు వారు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభయహస్తం ధరఖాస్తులతో పాటు ఇతర ధరఖాస్తులను కూడా అందజేయవచ్చని వారు తెలిపారు.

## 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు

*నడిగూడెం, జనవరి 3 ప్రభాతవార్త*

2024-25 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి గాను ఈ నెల 6లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. 2023 - 24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ధరఖాస్తులు చేసు కునేందుకు అర్హులన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ. 100 ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు పాఠశాలలోని కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ఈ నెల 12 నుండి విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు

*నడిగూడెం, జనవరి 3 ప్రభాతవార్త*

ఈ నెల 12 నుండి 17 వరకు విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులను ప్రకటిస్తూ విద్యాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరిగి 18న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. 14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ పండుగను ప్రజలు జరుపుకోనున్నారు. అన్ని విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటిస్తూ విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## వీరబోయిన ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

*కేతేపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:*



కేతేపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన ఎల్లయ్య గత కొన్ని రోజుల క్రితం పక్షవాతం రావడంతో పూర్తిగా లేవలేని పరిస్థితుల్లో ఉన్నాడు. ఆ విషయం తెలుసుకున్న యాదవ యువసేన తరపున వారి కుటుంబానికి రూ. 15,116లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

కోదాడ వార్త

## సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందజేస్తాం

*మునగాల, జనవరి 3 ప్రభాతవార్త*



మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆమెమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా అభయహస్తం పేరుతో గా ్యరెంటీలకు అర్హులైన ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరి స్తుందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం ప్రజల ను ండి ధరఖాస్తులను స్వీక రించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపిడివో విజయ లక్ష్మి, గ్రామ సర్పంచ్, ఆర్ఐ రాధ, పంచాయితీ కార్యదర్శి, కౌంటర్ ఇంచార్జి, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో 8544 ధరఖాస్తులు

*నడిగూడెం, జనవరి 3 ప్రభాతవార్త*

మండలంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో 8544 ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడివో సయ్యద్ ఇమామ్ తెలిపారు. 15 గ్రామ పంచాయితీలలో నేటితో గ్రామసభలు ముగిసినట్లు పేర్కొన్నారు. వచ్చిన ధరఖాస్తులన్నీ ఆన్‌లైన్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో గ్రామసభలు విజయవంతంగా పూర్తిగావించినట్లు పేర్కొన్నారు. 85 శాతం మేరకు ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

## బాలికా విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిభాయి పూలే

*నడిగూడెం, జనవరి 3 ప్రభాతవార్త*



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ ఎం. వసంత, ఎ. రేణుక సావిత్రిభాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాలికా విద్యకు ఆమె ఎంతో ప్రాధాన్యత కల్పించిందన్నారు. మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంతో మంది విద్యార్థుల ఉన్నతికి తోడ్పడిందన్నారు. మహిళా హక్కుల సాధనకు, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**నాగార్జునసాగర్, జనవరి 03, ప్రభాతవార్త:**



సావిత్రిబాయిపూలే ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల ప్రిన్సిపల్ రజనీ కాంత్ అన్నారు. బుధవారం గురుకులంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గుర్తుచేస్తూ ఆమె గొప్పతనాన్ని విద్యార్థు లకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గురుకుల పాఠశాల ఏటిపి రమేష్ కళాశాల ఏటిపి ధనమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు దిగితే...ప్రమాదమే !

### బీటు వేశారు...మట్టి మరిచారు

**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి నుండి రామన్నపేట మండల కేంద్రం వరకు ఇటీవల రహదారికి బిటి పునరుద్దరణ పనులు చేపట్టారు. ఈ రహదారిపై గుంతలు పడి ఆధ్వానంగా మారడంతో పాత తారుపై కొత్తగా బిటి వేశారు. దీంతో గతంలో కన్నా రహదారి కొంత ఎత్తు పెరిగింది. భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్రవాహనాలు ఒక్కసారిగా కిందకు దిగాలంటే ఎత్తు ఉండటంతో అదుపుతప్పి పడిపోతు ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రహదారికి అంచుల వెంట మట్టితో చదును చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి : ఇర్ల రామకృష్ణ

**నాగార్జునసాగర్, జనవరి 03, ప్రభాతవార్త:**



నందికొండ మున్సిపాలిటీలో ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీలు ప్రతి పేద ప్రజలు వినియోగించుకోవాలని తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ కోరినారు. కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ప్రజలు అందరూ కూడా వినియోగించుకోవాలని రాబోయే రోజులలో మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు ప్రభుత్వం తీసుకురానున్నదని అన్నారు. నందికొండ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడుపుదమని కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్, నిరంజన్, వార్డు స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పోలీస్ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హక్కులకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి

### సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్

**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త:**

సమాజంలో అసమానతలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించి మహిళా హక్కుల సాధన కోసం విశేషంగా కృషిచేసిన మహోన్నత వ్యక్తి సామా జిక ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేషన అన్నారు. సంఘ సంస్కరణ దేశ ప్రథమ మహిళా ఉపా ధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను చిట్యాల మండలం లోని వెలిమినేడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆపార్టీ కార్యా లయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహిళల విద్యా హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సంఘ సంస్కర్తలు పూలే దంపతులు అని అన్నారు. స్త్రీ జనోద్దరణకు పాటు పడిన సావిత్రిబాయి పూలే దశ మొదటి ఉపాధ్యాయురాలుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి



శంకరయ్య , మల్లం మహేష్, పార్టీ మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నెల్లికంటి నర్సింహ్మా, గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, నాతి వెంకటరామయ్య, అరూరి నర్సింహ,మేడి కృష్ణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహ మృతికి సిపిఎం నాయకుల నివాళి

**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సిపిఎం చిట్యాల మండల నాయకులు అరూరి శంభయ్య తండ్రి అరూరి నర్సింహ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్‌లు ఆపార్టీ నాయ కులు, కార్యకర్తలతో కలిసి ఆ గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి నర్సింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుమారులు అరూరి దుర్గయ్య, యాదయ్యలను పరామర్శించారు. మృతుడి కుమాలు అరూరి దుర్గయ్య, యాదయ్యలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింహ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. పార్టీకి ఆయన చేసిన నివాళులర్పించిన వారిలో ఆపార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ, మాజీ ఎంపిటిసి నెల్లికంటి నర్సింహ,



నాయకులు నాతి వెంకటరామయ్య, గ్రామ కార్యదర్శి పందినరేష్, పోలగోని సత్తయ్య, అరూరి నర్సింహ్మా, చిర్రగోని లింగయ్య, బొడ్డుపల్లి శ్రీను, గడ్డం నర్సిరెడ్డి,నాతి కిరణ్, బుచ్చిరెడ్డి, మేడికృష్ణ, ధనంజయ, గోలి సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

## ప్రజల వద్దకు పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం : మున్సిపల్ చైర్మన్ రాజు

**చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త**



ప్రజల వద్దకు పాలన కాంగ్రెస్ ప్రభుత్వంనే సాద్యమౌతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా బుధవారం స్థానిక 12,13 వార్డుల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో ఆర్డిఓ జగన్నాథరావు, ఫారెస్టు జిల్లా అధికారి పద్మజా రాణిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల నాయకత్వంలో చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తాడూరి శిరీష పరమేష్, సుల్తాన్ రాజు, నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, తోర్పునూరి రవి కుమార్, నర్సింహాలతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

## శ్రీరాముడి అక్షింతలతో ర్యాలీలు

**చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త**



అయోద్య రామ మందిరం నుంచి శ్రీరాముడి అక్షింతలు వచ్చిన సందర్భంగా తంగడపల్లిలో బుధవారం శ్రీరాముడి ర్యాలీ నిర్వహించారు. 108 రోజుల పాటు పూజలు అందుకున్న శ్రీరాముడి అక్షింతలు తంగడపల్లి ఇంద్రపాల ముత్యాలమ్మ గుడి సన్నిదిలో కొలువుదీరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు, ఆలయ చైర్మన్ రావుల స్వామి, వైస్ చైర్మన్ శామకూర యాదయ్య, కొండూరు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, బాలగోని వెంకటేశం, బత్తుల లింగస్వామి, ఆలె చిరంజీవి, శివకుమార్ తదితరులున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో బుధవారం నిర్వహించిన అంతర్ కళాశాల క్రీడా పోటీల్లో భాంగా నిర్వహించిన క్రికెట్ పురుషుల విభాగ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఓఎస్‌డిటు విసి అల్వాల్ రవి, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా॥ఉపేందర్, ఎంఎంఆర్.కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ మాజీ ప్రిన్సిపల్ డా॥సత్యనారాయణ, కళాశాల వైస్ చైర్మన్ డా॥పెసరు శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్ తదితరులున్నారు.



## పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

**చందంపేట,3జనవరి,ప్రభాతవార్త:**

మండలంలోని పోలేపల్లి ఎంపి యుపిఎస్ పాఠశాలకు పోలేపల్లి ఉప సర్పంచ్ సభావట్ రమేష్‌నాయక్ బుధవారం స్కూల్ చైర్మన్ కొమ్ము వెంకటయ్య ఆధ్వర్యంలో మైక్‌సెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ కొమ్ము వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాద్యాయులు శ్రీనివాస్, ఉపాద్యాయులు అంజలి, పద్మశ్రీ,శ్రీను, విజయ్, లీనా విజయ,మధు, పర్వీన్ సుల్తానా,తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వం సకాలంలో అందించాలి

## -జిల్లా డిఎఫ్‌పిఎస్ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

బాధిత మత్స్యకారుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వం సకాలంలో అందించాలని జిల్లా డిఎఫ్‌పిఎస్ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన కోరుట్ల నియోజకవర్గ గంగపుత్ర ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు మృతి చెందగా బాధిత మత్స్యకారుల కుటుంబాలకు అందవలసిన ఇన్సూరెన్స్ డబ్బులు గత ప్రభుత్వ హాయంలో సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొన్నారాని వాటిని ప్రస్తుత ప్రభుత్వం సత్వరమే అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకబడిన గంగపు త్రుల సాంప్రదాయ చేపల వృత్తిపై టిఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ అణిచివేతకు పాల్పడి తమ జీవనోపాధిని దెబ్బతీశారాని, కులాల మధ్య చిచ్చుపెట్టి తమపై దాడులకు పురిగోల్పారాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం తమ సాంప్రదాయ మత్స్యజీవనోపాధి హక్కులకు భంగం కలిగించకుండా తమ హక్కులను రక్షించాలని కోరారు. అలాగే జిల్లాలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడంతో పాటు పలు సమస్యలపై చర్చించడానికి ఈనె ల21న మెట్‌పల్లి పట్టణంలో కోరుట్ల నియోజకవర్గం గంగపుత్రుల సమావేశం ఏర్పాటు చేయనున్నామని ఇట్టి సమావేశానికి



గంగపుత్రులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గంగపుత్ర సంఘాల ప్రతినిధులు కంతి హరికుమార్, డైరెక్టర్లు తోకల రాజు, ఎల్ల శ్రీనివాస్, పరె శంకర్, పల్లికొండ భూమేష్, కల్లెడ రాజశేఖర్, ఆర్మూర్ రమేష్, చిట్యాల రాజేందర్, ముత్తయ్య, నక్క శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య పూజిత అక్షింతల ఊరేగింపు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతల ఊరేగింపు పట్టణంలోని శ్రీ చెన్నకేశవనాథ స్వామి ఆలయం నుండి చైతన్య నగర్ వరకు బుధవారం ఘనంగా జరిగింది. ఇట్టిఊరేగింపులో మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో ఆనందోత్సాహాల మధ్య నృత్యాలు చేస్తూ, భజనలు చేస్తూ అక్షింతల వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ తపోవనం ఆశ్రమం నుండి శ్రీవిశోకతీర్థ స్వామి పాల్గొని ప్రసంగించారు. ఇట్టి కార్యక్రమంల శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పోహార్ తుకారాం, మామిడాల కళ్యాణ్, మర్రి భాస్కర్, ఇల్లెందుల శ్రీనివాస్, వద్దేపల్లి చిన్నయ్య, అడ్లగట్ల నర్సయ్య, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కొండ్రికర్ల గ్రామసభలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో జరిగినటువంటి ప్రజాపాలన గ్రామసభలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కొమొరెడ్డి కరంలు బుధవారం పాల్గొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ అర్హులందరూ కూడా తమ దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గత ప్రభుత్వ పాలనలో వ్యవహరించిన విధంగా వ్యవహరించరాదని పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పాదర్శకంగా పనిచేయాలని తెలిపారు. ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు గతంలో కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని దృష్టిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాలని



పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్ల కిష్టాగౌడ్, రమేష్‌రెడ్డి, మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల బిసి సంఘ అధ్యక్షుడిగా రాజేష్‌కుమార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల బిసి సంఘం అధ్యక్షుడిగా సిరిపురం రాజేష్‌కుమార్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మణ్‌భేరి నరేష్ నియమక పత్రంను అంద జేశారు. ఈ మేరకు రాజేష్ ుమార్ మాట్లాడుతూ బిసిల ఐక్యతకు అలాగే సమస్యల పరిష్కారం కోసం నిరం తరం పోరాడుతానని తెలిపారు. ఈ కార్య కమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, బొమ్మల శంకర్, అధికార ప్రతినిధి రుద్ర ప్రసాద్, మచ్చర్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేయాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



అధికారులు అంకిత భావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదప్రజలకు అందుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి కరం, జువ్వాడి కృష్ణారావులు తెలిపారు. బుధవారం మండలంలోని కేశపూర్, కోజన్‌కొత్తూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని గత ప్రభుత్వ హాయంలో పనిచేసినట్లు అధికారులు పనిచేస్తే కుదరదని పారదర్శకంగా పనిచేసి ప్రజలకు మరింత మేలు చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా ప్రజలకు మేలు చేయడమేనని ఈ విషయాన్ని గుర్తించి అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ ద్వారానే పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజాపాలన ప్రత్యేక అధికారి ఆర్డీఓ రాజేశ్వర్, జడ్పిసీఈఓ రఘువరన్‌లు పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ కట్కంప్రభు, ఎంపిఒ కృపాకర్, సర్పంచ్‌ల సంఘం సాగర్, ఆవుల మహేష్, దాసరి పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, విద్యావక్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయతిని పురస్కరించుకుని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం బుధవారం పూలమాల వేశారు. అలాగే బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈమేరకు పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని విద్యావంతులుగా మార్చడానికి కృషి చేసిందని, రచయిత్రిగా విద్యావంతులుగా ఉండి ప్రజాసేవయే కర్తవ్యంగా అందరిని విద్యావంతులుగా చేయాలనే తపనతో సమాజ సేవకు పాడుపడదారాని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాం గ్రెస్ నాయకులు రాంప్రసాద్, అందె మారుతి, తాండ నర్సయ్య, బర్ల వంశీ, సుంకె ప్రసాద్, రమేష్, పొట్ట ప్రేమ్, బుర్ర మహేందర్, బోనగిరి జలపతి, బండి నాగరాజు, బిసి సంక్షేమ నాయకులు ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, బాలె అజయ్, బొమ్మల శంకర్, కృష్ణమూర్తి, భూమేశ్వర్, దయ్యరఘు,బత్తుల లక్ష్మణ్, నీరటి రాజేందర్, గౌరుమంతుల సురేందర్, సోమిడి శ్యామ్, ఆసతి శివ, నేరేళ్ళ జగన్, ప్రమీల, ఎండి సలీం, మాధవి, సరస్వతి, మాధవీలత, ప్రమీల, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ, జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మాజీ జడ్పిటిసి ఎల్లాల జలపతిరెడ్డి కుమార్తె సామ సుజాత రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా జరిగిన అంతిమయాత్రలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి జువ్వాడి కృష్ణారావు బుధవారం పాల్గొని మృతదేహానికి ఘన నివాళులర్పించారు. మృతురాలు సుజాత కుటుంబ సభ్యులకు తమప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కాంతం రాజం, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ వడ్డీ రేట్ల పెంపు



తపాలా శాఖ మరో మారు వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుందని గోదావరిఖని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నుంచి మార్చి 31 వరకు ఈ కొత్త వడ్డీ రేట్లు వర్తించనున్నాయని చెప్పారు. పెరిగిన వడ్డీ రేట్ల ప్రకారం సేవింగ్స్ డిపాజిట్‌పై 4.0శాతం, ఒక సంవత్సరం టైమ్ డిపాజిట్‌పై 6.9 శాతం, రెండు సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 7.0, మూడు సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 7.1శాతం, ఐదు సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 7.5శాతం, ఐదు సంవత్సరాల రికరింగ్ డిపాజిట్‌పై 6.7 శాతం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌పై 8.2శాతం, నెలవారీ ఆదాయ ఖాతా పథకంపై 7.4శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌పై 7.7శాతం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకంపై 7.1శాతం, సుకన్య సమృద్ధి ఖాతా పథకంపై 8.2శాతం పెంచిందని తెలిపారు. ప్రజలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఈ పెంపు జరిగిందని, ఈ కొత్త వడ్డీ రేట్లతో గోదావరిఖని, రామగుండం వ్యాప్తంగా తపాలా శాఖ స్పెషల్ క్యాంపెనింగ్ నిర్వహిస్తోందని, కొత్త వడ్డీ రేట్లను ప్రజలకు వర్తింపజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు దగ్గరనున్న పోస్టాఫీస్‌లో సంప్రదించాలని కోరారు.

## గడపగడపకు రాములోరి అక్షింతలు

చింతపల్లి ప్రభాతవార్త:



దశాబ్దాల ఎదురుచూపు తరువాత హిందువుల కల సాకారమవుతున్న నేపధ్యంలో ప్రతి ఒక్కరూ రామ జన్మ భూమి అయోధ్యకు వెళ్ళలేక పోయిన శ్రీ రాముని ఆశీర్వాదం ప్రతి ఇంటికి చేరే విధంగా శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ వారి సౌజన్యంతో దేశంలోని ప్రతి గడపకు అయోధ్య శ్రీ రామ లల్లా ప్రాణప్రతిష్ట అక్షింతలు అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. చింతపల్లి మండల కేంద్రానికి చెరుకున్న శ్రీరాములోరి అక్షింతలను గడప గడపుకు అందజేయు కార్యక్రమాన్ని రామ భక్తులు బుధవారం ప్రారంభించారు. రాముల వారి ఫోటో, కరపత్రం, శ్రీ రామలల్లా ప్రాణప్రతిష్ఠ అక్షింతలను గ్రామంలో ఊరేగింపుగా రామ నామ స్మరణతో భక్తులు ప్రతి ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, రామ భక్తులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు మహంకాళి ఆలయంలో చోరీ

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం విరాట్ నగర్ కాలనీ(కుర్మేడు గేటు) నాగార్జున సాగర్ హైదరాబాద్ హైవేకు గల మెట్టు మహంకాళి దేవాలయంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆలయ పూజారి పోలోజు బ్రమ్మచారి రోజు మాదిరిగా బుధవారం తెల్లవారుజామున ఆలయం వద్దకు వెళ్లి చూడగా తాళం పగులగొట్టి ఉండడంతో గ్రామపెద్దలకు సమాచారం ఇచ్చాడు. గ్రామపెద్దలు పోలీస్‌లకు సమాచారం అందించి పరిశీలించగా రూ.15వేల విలువ గల యాంప్లిప్లేయర్ దొంగిలించినట్టు నిర్ధారించారు. ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కొనసాగుతున్న ఆరుగ్యారంటీలా దరఖాస్తులస్వీకరణ

**-ఐదవరోజు 2307 దరఖాస్తులు**

**-ఎమ్మార్వో శంషుద్దీన్**

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలో ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల కార్యక్రమం బుధవారం నాటికి ఐదవ రోజుకు చేరింది. చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల, ఉమ్మంతాలపల్లి, హరిజనాపురం, పోలేపల్లి రాంనగర్, గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులనుండి 2307 దరఖాస్తులను స్వీకరించినట్టు ఎమ్మార్వో శంషుద్దీన్ తెలిపారు. గ్రామాల వారిగా గోడుకొండ్ల 1105, ఉమ్మంతాలపల్లి 504, హరిజనాపురం 219, పోలేపల్లి రాంనగర్ 479 దరఖాస్తులు ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి ఉత్సవాలు

దేవరకొండ,3జనవరి,ప్రభాతవార్త:

దేవరకొండ పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రి బాయిపూలే 193వ జయంతి ఉత్సవాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ప్రజా సంఘాల జెఏసి జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి వెంకటయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాద్యాయురాలని, పూణే చుట్టు పక్కల బాలికల విద్య కోసం దాదాపు 18 పాఠశాలలు స్థాపించి మహిళలకు అక్షరాలు నేర్పించి విద్యతో చైతన్యం చేసినటువంటి గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. అదేవిదంగా వితంతు వివాహాలు, బాల్యవివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను ఎదుర్కొన్నారని, కుల నిర్మూలన కోసం, సామాజిక రుగ్మతల నిర్మూలన కోసం ఉధ్యమాలు నడిపించారన్నారు. నేటి సమాజంలోని బహుజన మహిళలు ఐక్యమై చతన్యం పొంది బహుజన రాజ్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆమె జన్మదినాన్ని టీచర్స్ డేగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు చల్లేటి భాస్కరాచారి, మాజి కౌన్సిలర్ పొట్ట సుగుణయ్య,మెడ సైదులు, మాల మహానాడు డివిజన్ జనరల్ సెక్రటరీ పున్న శీను నేత, రాచమల్ల నాగయ్య ముదిరాజ్, జక్కుల మల్లేష్, బూడిద వెంకటేష్, పండ రఘురాములు, ఎంఆర్‌పిఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ అడుగుల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా 5వ రోజు ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ

దేవరకొండ,3జనవరి,ప్రభాతవార్త:

మండలంలోని వివిద గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. డిసెంబర్ 31, జనవరి 1 న్యూ ఇయర్ సందర్భంగా రెండు రోజులు విరామం ఏర్పడిన అనంతరం జనవరి 2,3 తేదీలలో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు అధికారులు పకడ్బంధీగా ధరఖాస్తులు స్వీకరించారు. ఉదయం నుండే గ్రామాలలో ప్రజలు బారులు తీరి ధరఖాస్తులు అందజేశారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలలో అధికారులు పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అభయహస్తం ఆరు గ్యారెంటీలకు సంబందించిన ధరఖాస్తు పత్రాలను ప్రజలకు పంపిణి చేసి, పూర్తి చేసిన ధరఖాస్తులను స్వీకరించారు. బుధవారం పత్లావత్ తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ వంకుడావత్ రాజుకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఎంపివో సివి. నరసింహారావు, మండల మహిళా సమాఖ్య ఏపిఎం వడ్లమల్ల యాదయ్య, డిప్యూటి ఎమ్మార్వో అనిల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్‌లు ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిద వార్డుల సభ్యులు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.



## పోలమోని రాములమ్మ మృతి బాధాకరం

**-సర్పంచ్ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్**

చింతపల్లి ప్రభాతవార్త:


పోలమోని రాములమ్మ మృతి చాలా బాధాకరమని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన మొదటి వార్డు నెంబర్ పోలమోని అయోధ్య తల్లి రాములమ్మ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె పార్ధివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చేవురి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్‌లు గౌని జంగయ్య, కురుమేటి బజారు, బిజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు పోలమోని శేఖర్, ఉపసర్పంచ్ పెంటమల్ల జంగయ్య, గౌని జంగయ్య, వార్డు సభ్యులు కొండ్రెడ్డి రాములు, చిలువేరు జంగయ్య, కురుమేటి రామకృష్ణ, గాదరి జంగయ్య, తేరేటిపల్లి శేఖర్, చేపూరి వెంకటేష్, గునిగంటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు(ఎం) మండలం కోరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం తల్లి బుధవారం మరణించడంతో వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోలిపురం లక్ష్మారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు దారం ఆంజనేయులు, గుప్తా, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, గ్రామ పెద్దలు శ్రీరాముల భవనా ఋషి, సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, వార్డు సభ్యులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేశ్వరం మధుసూదన్, లగ్గాల సోమయ్య, బోడ చంద్రమౌళి, తుమ్మ శ్రీరాములు, చుంచు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిభాయి ఫూలే జయంతి వేడుకలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మొరిపిరాలలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయురాలు వేనేపల్లి సుజాతని పూలదండ, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య పట్ల ఆమె చేసిన కృషిని వివరిస్తూ, విద్యార్థులు అందరూ కూడా సావిత్రి బాయి పూలేని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జూకంటి కరుణాకర్, ఎర్రబెల్లి నాగమల్లు, సూరారం సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## అర్హులైన ప్రతి కుటుంబాన్నికి ఆరు గ్యారంటీల ఆభయాహస్తం అమలు

## త్వరలోనే రోడ్లు,లిఫ్ట్ పనులను మొదలు పెడుతాము

## కోదండపురం శ్రీవెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

## మండలన్ని ఆదర్శమండలంగా తీర్చిద్దిదుతా

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**పెద్దఅడిశర్లపల్లి,జనవరి03,ప్రభాతవార్త:** నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి కుటుంబాన్నికి ఆరు గ్యారంటీల ఆభయాహస్తం అందించడమే ప్రభుత్వం లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, గెలిచిన తర్వాత తొలిసారిగా బుదవారం నాడు మండలంలోని కోదండపురం గ్రామాన్నికి విచ్చేసిన ఎమ్మెల్యేకు జిల్లాపరిషత్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభరాణీ ఎ. విరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు వీరబోయిన ఎల్లయ్య అద్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలకడంతోపాటు శాలువాతో సన్మానించారు, అనంతరం కోదండపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులతో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లోను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యమని, నియోజకవర్గంలోని రోడ్లు, లిఫ్టులకు సంబందించిన పనులపైన త్వరలోనే పూర్తి సర్వే నిర్వహించి పనులు మొదలుపెడుతామని ఆయన అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో అభయాహస్తం ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామన్నారు,ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా చూడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు,మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ్మా, పీఏసీఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి, వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీలు వెంకటేశ్వర్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, మైనం సంధ్యజానయ్య, మద్దిమడుగు కళమ్మకర్ణయ్య, నారాయణ, అంజిరెడ్డి, విజయలక్ష్మిమున్నా, కుక్కల గోవర్ధన్‌రెడ్డి,వీరమళ్ల పరమేష్, మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ, ఘనపురం శంకర్,పోతెం సహదేవుడు, అమరేందర్‌రెడ్డి, చిరంజీవి, అమటి శివ, యాదగిరి, చిన్నా, శ్రీను, పేర్ల కొండల్, శంకర్, నాగేష్, లింగయ్య తదితరుల పాల్గొన్నారు.





# పోరాటాల గడ్డ రేణికుంట గ్రామ సమస్యలన్ని పరిష్కారిస్తా

## ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రేణికుంట గ్రామానికి ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజాపాలన కార్యక్రమ శ్రీకరానికి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ విజయోత్సవ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మొదటగా రేణికుంట మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం గ్రామంఒల గల దుర్గామాత దేవాలయంలో అమ్మవారికి పూల దండ వేసి కాంగ్రెస్ పార్టీ నాయకుల మొక్కులను చెల్లించడం జరిగింది. అనంతరం ర్యాలీగా బయలుదేరి స్వతంత్ర సమరయోధుడు చింతలపూరి రామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. గ్రామసభ ఏర్పాటు చేసిన ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అర్చక స్వామి వేద ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సభ కార్యక్రమంకు సర్పంచ్ అధ్యక్షత వహించగా గ్రామ ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా ప్రతిపక్ష నేతగా ఎన్నో సమస్యలపైన పోరాటం చేశామని, కానీ అవి ఇప్పటివరకు నెరవేరలేదని, గతంలో గ్రామానికి మాజీ మంత్రులు ఎర్రవల్లి దయాకర్ రావు, జిల్లా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, రేణికుంట గ్రామంలో పలు ప్రారంభోత్సవాలు చేసినప్పుడు వారికి చాలా వినతులు అందజేయగా ఆ సందర్భంగా మంత్రులు చల్లూరు నుండి రేణికుంట వరకు బీటి రోడ్డు మంజూరి చేస్తామని చెప్పి, దానిని రెండు కిలోమీటర్ల మాత్రమే పరిమితం చేశారని, రేణికుంట నుండి పుట్టగూడెం వరకు రోడ్డు సాంక్షన్ చేస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు ఎలాంటి సాంక్షన్ చేయలేదని, కోటి రూపాయల నిధులు ఇస్తామని చెప్పి 20 లక్షలు మాత్రమే ఇచ్చారని, ఆ సభలో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చలేదని, రేణికుంట నుండి చల్లూరు వరకు మిగతా మూడు కిలోమీటర్ల వర్క్ మిగిలి ఉంది కాబట్టి ఆ రోడ్డు సాంక్షన్ చేసి అదే లింక్ రోడ్డు అనుసంధానంగా ఉన్న కాల్వపల్లి నుండి రేణికుంటకి మరో రెండు కిలోమీటర్లు సాంక్షన్ చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రేణికుంట నుండి పుట్టగూడెం వయా నర్సాపూర్ వరకు పూర్తి చేయాలని కోరారు. ఈ రెండు గ్రామాలు రేణికుంట, నరసాపూర్ ఒకే ఎంపీటీసీ పరిధిలో ఉన్నందున దానిని సాంక్షన్ చేసి మీ హయాంలో పూర్తి చేయవలసిందిగా కోరారు. మా గ్రామం మారుమూల ప్రాతం మా గ్రామ యువకులు అందరూ కూడా విద్యా నిమిత్తం పక్క ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తున్నది కాబట్టి రాజాపేట మండలానికి మంజూరి అయిన బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ ఇప్పుడు ఆలేరులో ఉన్నది, దానిని మా రాజాపేట మండలానికి తీసుకువచ్చి తమ రేణిగుంట గ్రామంలో ఖాళీగా ఉన్న స్కూలు సముదాయానికి తీసుకురావాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య ఉన్నది కాబట్టి ఈ ప్రాంతంలో చేనేత పరిశ్రమ, వ్యవసాయ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చేయాలని కోరారు. అదేవిధంగా మా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య త్రీవంగా ఉన్నందున ఆ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించి గ్రామం శుభ్రత పాటించే విధంగా చూడవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న చాలా సమస్యలు నేను విన్నానని, వాటిని తప్పకుండా పరిషన్కరిస్తానని తెలిపారు. రేణికుంట-బేగంపేట మధ్యలో నిర్మిస్తున్న వాగుపై వంతెన నిర్మాణంలో జాప్యం ఉన్నదని, ఆ సమస్య పరిష్కారానికి కాంట్రాక్టర్‌తో చర్చించానని, త్వరగా ఆ వర్క్ కంప్లీట్ అయ్యేందుకు చర్యలు చేపడతానని తెలియజేశారు. గ్రామానికి ఉన్న డ్రైనేజ్ సమస్య, లింకు రోడ్ల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలోని మహిళలు ఇక్కడి నుండి జనగామకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని, వెంటనే డిఎంతో మాట్లాడి బస్సు ఏర్పాటుకు చర్యలు చేపడతానని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని ప్రతి లబ్ధిదారునికి చేరే విధంగా చూస్తానని, అదేవిధంగా అందరూ ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. ఈ ఆరు గ్యారెంటీ స్కీములు లబ్ధి చేకూర్చే విషలో ఎలాంటి రాజకీయపక్షపాతం చూపించనని తెలియజేశారు. ఈ గ్రామం పోరాటాల పురిటిగడ్డ అని, ఎన్నో రాజకీయ ఇబ్బందులను ఎదుర్కొన్నానని, అయినప్పటికీ మంచి మెజారిటీ ఇచ్చిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు జిల్లా మంత్రులతో చర్చించి, మాట్లాడి ఎక్కవ మొత్తంలో నిధులు వెచ్చిస్తానని తెలిపారు. ఎంతో అభిమానంతో మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల విషయంలో ఇబ్బంది పడుతున్నారని, వాటిని పరిష్కారిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ కృష్ణారెడ్డి, ఎంపీపీ గోపగాని బాలగాని, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, ఎమ్మార్వో దామోదర్, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్ రావు, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ కుమాట్, సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ, పంచాయతీ సెక్రటరీ బీరు పవన్, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాపాలన స్వీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య చేపట్టారు.





# లిఫ్టుల నిర్వహణపై సమావేశం

**ప్రభాతవార్త, సూర్యాపేట**

ఈ నెల 4న ఉదయం 11:30 గంటలకు హైద్రాబాద్ ఐడిసి ముఖ్య కార్యాలయంలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లోని ఎత్తిపోతల పథకాల నిర్వహణలో భాగంగా సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి, ఐడిసి ఎండి, సూర్యాపేట జిల్లా చీఫ్ ఇంజనీర్, పలువురు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. ఉన్న లిఫ్టులకు మరమ్మత్తుల విషయం, కొత్త లిఫ్టుల ప్రతిపాదనలపై సమావేశంలో సమీక్ష చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న లిఫ్టుల పరిధిలో సమస్యలుంటే రైతులు నేరుగా సమావేశానికి హాజరై సలహాలు, సూచనలు ఇవ్వవచ్చు. రెండు నియోజకవర్గాలలోని ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని సమస్యలను వివరించవచ్చు.

# మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన కెఎల్ఎన్



**కోదాడ రూరల్, జనవరి 3 ప్రభాతవార్త**

టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్ బుధవారం హైద్రాబాద్‌లోని సెక్రటేరియట్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో మంత్రి ఉత్తమ్‌ను సన్మానించారు. అదే విధంగా రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు కెఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు.

# రైతన్నలకు శుభవార్త

## రైతుబంధు డబ్బులు వచ్చేశాయి

**చండూరు,3జనవరి,ప్రభాతవార్త:**

టిఆర్ఎస్ హయాంలో రైతు బంధు నిధులు ఒకటి రెండు రోజుల వ్యవధిలో రైతన్నల ఖాతాలలో జమ అయ్యేవి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తరువాత ఒక ఎకరం ఉన్న వాళ్లకు కూడా డబ్బులు జమ కాలేదు.మూడు వారాల కిందటే డబ్బుల జమ ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు. మొదట 10గుంటల భూమి ఉన్న రైతుల ఖాతాలలో రైతుబంధు డబ్బులు జమ చేసిన ప్రభుత్వం ఆ తరువాత అర ఎకరం ఉన్న వాళ్లకు జమ చేసింది.ఆ తరువాత నేటి వరకు కూడా ఎకరంపై భూవిస్తీర్ణ కలిగిన రైతులకు డబ్బులు జమ కాలేదు,రైతుబంధు డబ్బుల ప్రక్రియ వేగంగా సాగటంలేదు.గుంటలవారిగా డబ్బులను జమ చేస్తోంది ప్రభుత్వం.కాగ నిన్నటివరకు డబ్బులు జమ అయ్యాయా లేదా అని తెలుసుకునేందుకు బ్యాంకుల చుట్టూ ప్రధక్షిణలు చేశారు అన్నదాతలు,కేవలం గుంటలోపు ఉన్న వారికి మాత్రమే సందేశాలు రాగా, ఎకరానికి పైగా ఉన్న వారికి మాత్రం డబ్బులు జమకాలేదు.అంతేకాకుండా కొత్తగా పాస్ బుక్కులు వచ్చిన రైతులకు సంబందించి కీలక అప్డేట్ అందింది. పంట పెట్టుబడి సాయం కోసం మొన్నటివరకు వీరి నుంచి ధరఖాస్తులను స్వీకరించగా, రెండు రోజుల క్రితం ధరఖాస్తులను స్వీకరించకుండా సైట్‌ను ఫ్రీజ్ చేసినట్లు తెలిసింది,దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.ఇకనుంచి రైతుబంధు స్థానంలో రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాలలో కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేయనుంది.



# ప్రజాపాలనలో అందరు భాగస్వామ్యులు కావాలి





**– ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్**

*గరిడేపల్లి,జనవరి 3 (ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అందరు భాగస్వామ్యులు కావాలని ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుజాత శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతు ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మండల అధికారులను కోరారు. అధికారులు, మండలంలోని ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభయహస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నూతన ప్రభుత్వం ఆధ్వర్యంలో మండలంలో నిలిచిపోయిన పలు సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తానని తెలిపారు. చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా గానుగబండ, రాయినిగూడెం ఎంపిటిసిలు పరమేశ్, సందీప్‌లు మాట్లాడుతు వచ్చే వేసవికాలం దృష్టిలో పెట్టుకుని తాగునీటి అవసరాలకోసం గ్రామాల్లోని చెరువులను సాగర్ నీటితో నింపాలని ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కల్మల్‌చెర్వు గ్రామంలో కరెంటు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ సర్పంచు మూలగుండ్ల విజయసీతారాంరెడ్డి సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కల్మల్‌చెర్వు పరిధిలో ఉన్న సబ్‌స్టేషన్‌లో గ్రామంలోని ఎల్‌టిలైన్, వ్యవసాయానికి వినియోగించే ఫీడర్‌కు ఉండటంతో కరెంటు సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని కల్మల్‌చెరువు గ్రామానికి ప్రత్యేక ఫీడర్‌ను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. గరిడేపల్లి నుంచి గానుగబండ గ్రామానికి వెళ్లే రహదారిలో పరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న వంతెన శిధిలావస్థకు చేరి సగం కూలిపోయిందని ఆవంతెనను వెంటనే నిర్మించేదుకు నిధులు మంజూరు కోసం కృషి చేయాలని గానుగబండ ఎంపిటిసి పరమేశ్ కోరారు. వంతెన కూలిపోవటంతో గానుగబండ వెళ్లే వారు పరెడ్డిగూడెం గ్రామం మీదుగా చుట్టు తిరిగి వెళ్లవలసి వస్తుందని దీంతో అదనంగా రెండు కిలోమీటర్లు దూరం ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వంతెనను నిర్మించాలని కోరారు.

**ఎంపిపి దంపతులకు సన్మానం :**

సర్వసభ్య సమావేశం అనంతరం ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ దంపతులను కీతవారిగూడెం ఎంపిటిసి షేక్ మున్సీనాబేగం, చాంద్‌మియా ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిపి ఆధ్వర్యంలో మండలం మరింత పురోగతి సాధించాలని ఈసందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ కవితారెడ్డి, మండల పరిషత్ సూపరెండెంట్ సుభాని, ఎంపివో మౌలానా, పిఆర్ ఏఇ ప్రదీప్, ట్రాన్స్‌కో ఏఇ నగేష్, మండల విద్యాధికారి చత్రునాయక్, ఏపివో సురేష్‌తో పాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు,మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెలికాం అడ్వైజరీ కమిటి సభ్యులుగా పోకల

*గరిడేపల్లి,జనవరి 3 (ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో అత్యున్నతమైన టెలికాం అడ్వైజరీ కమిటి బోర్డు మెంబర్‌గా మండలంలోని పొను గోడు గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు బుధవారం ఎంపికయ్యారు. తెలంగాణ మలిదశ పోరాటంలో ఈప్రాంతంలో కీలకంగా పనిచేయటమే కాకుండ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన పోకల వెంకటేశ్వర్లుకు అరుదైన గౌరవం దక్కింది. గతంలో టిఆర్‌ఎస్ మండల పార్టీ అద్యక్షులుగా, హుజుర్‌నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన పోకల వెంకటేశ్వర్లు ప్రస్తుతం బిజెపి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. టెలికాం బోర్డు కమిటి సభ్యులుగా ఎన్నికకావటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వటంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారునిగా గుర్తించిన బిజెపి ప్రభుత్వం ఈ అరుదైన గౌరవం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈఎంపికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంక టేశ్వరారవుకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం

*చండూరు/గట్టుప్పల్,3జనవరి,(ప్రభాతవార్త:*



గట్టుప్పల్ గ్రామానికి చెందిన వ్యక్తి మంగళవారం ఇంటినుండి వెళ్లి తిరిగి రాలేదు. ఈ విషయంపై ఫిర్యాదుదారు మందుల ఉషారాణి తన భర్త మందుల శంకర్ కనబడుట లేదని ఇచ్చిన వివరాల ప్రకారం గట్టుప్పల గ్రామానికి చెందిన మందుల శంకర్ (40) ఈ నెల రెండవ తేదీన ఇంట్లో గొడవ పడి ,తన ఫోన్‌ను ఇంటివద్ద వదిలి ఎవ్వరికీ చెప్పకుండా ఇంటినుండి వెళ్లిపోయి,సాయంత్రం వరకు తిరిగి రాలేదు. బంధువుల ఇండ్లలో వెతికినా జాడ లేకపోవడంతో బుధవారం మందుల ఉషారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సంతోషి కుమారికి సావిత్రి బాయి పూలే అవార్డు అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 3 (ప్రభాతవార్త*



మహిళా సాధికారిత, సమాజ సమగ్ర అభివృద్దికి విశేష సేవలు అందిస్తున్న డా॥అమృతం సంతోషి కుమారికి తెలంగాణ ప్రభుత్వ సావిత్రి బాయ్ పూలే ప్రతిభా పురస్కారంకు ఎంపికైంది. ఈ మేరకు బుధవారం రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రధానంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మహిళా చైర్ పర్సన్ బి.మణిమంజరిల చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యావంతుల వేధిక రాష్ట్ర కార్యదర్శి డా॥ మారగోని వెంకటేశం, బిసి యువజన సంఘం నియోజవకర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తిక్, బొల్లెపల్లి లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు చెరుకు సత్తమ్మ తదితరులున్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో ప్రవేశాలకు కోసం దరఖాస్తుల ఆహ్వానం

*బీబీనగర్, జనవరి 3 (ప్రభాతవార్త*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం 2024-25 విద్యా సం.రంనకు గాను ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్ధినీ, విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు వలిగొడం (బీబీనగర్) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి.కల్పన తెలిపారు. రూ.వంద రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత వచ్చిన ఫారంను అందుకు కావాల్సిన ఆధార్, బోనోఫైడ్, కుల ధృవీకరణ, పాస్ ఫోటోలు, మొబైల్ నంబర్‌ను జత చేసిన పూర్తి ధరఖాస్తును తమ కార్యాలయ పనివేళల్లో అందించాలని కోరారు.

## ఇంటింటికి ఆయోధ్య శ్రీరామ అక్షింతలు

*చండూరు,3జనవరి,(ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రోజున ఆయోధ్య శ్రీసీతారామ పూజిత అక్షింతలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, తెలంగాణ ఉధ్యమకారులు కళ్లెం సురేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ భజన కళాకారులు,కోలాట కళాకారులు ,పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొనగా ఇంటింటికి అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శ్రీసీతారామంజనేయ ఆలయ కమిటి సభ్యులు, అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి, మాజి అధ్యక్షులు చిలుకూరి శేఖర్‌రెడ్డి, కారింగు శ్రీనివాసులు, నల్ల కృష్ణయ్య,సింగపురం సంజీవరెడ్డి, సామ సత్తిరెడ్డి, కారింగు రాజు,పాశం వెంకట్‌రెడ్డి, సాము రవీందర్‌రెడ్డి, కారింగు సాయి, నల్ల మధు,సామ రాంరెడ్డి, జక్కల నరేష్, చిలుకూరి సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి సేవలు మరువలేనివి

*గరిడేపల్లి,జనవరి 3 (ప్రభాతవార్త*



మహిళల అభివృద్ధికి, విద్యావ్యాప్తికి,ఆధునిక భారతీయ సమాజ రూపకల్పనకు సావిత్రిబాయ్ పూలే చేసిన సేవలు మరువలేనివని వెలిదండ జిల్లా,ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కనకయ్య,వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని వెలిదండ పాఠశాలలో స్వర్గీయ సావిత్రిబాయ్ పూలే జన్మదినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు అణగారిన వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి సావిత్రిబాయ్ పూలే తన జీవితాన్ని అర్పించారని తెలిపారు. పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సివిరావు, బుచ్చారావు, కెవి సత్యనారాయణ, లక్ష్మయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి మంగమ్మ మృతి బాధాకరం

**-మద్రు పాండురంగారావు**



*చింతపల్లి ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన రెడ్డి మంగమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా మేనేజర్ మద్రు పాండురంగారావు అన్నారు. బుధవారం రెడ్డి మంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన వంతు ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యం, రూ.10వేలను అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నాడు. తీదేడు గ్రామంలో ఎవ్వరు చనిపోయిన కూడా మద్రు పాండురంగారావు ఈ విధంగా ఆర్థిక సహాయం అందజేస్తూ గ్రామ ప్రజల మన్నలను పొందుతున్నాడు. ఈ కార్యక్రమంలో గునమోని శ్రీనివాస్, ఈడమోని శ్రీనివాస్ యాదవ్, రెడ్డి చంద్రయ్య, రాశిక రామలింగం, రెడ్డి రాములు, రాశిక వెంకటేష్, కిషన్, బొడ్డు వెంకటయ్య, బొడ్డు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణలో పారదర్శకంగా వ్యవహరించాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*జంకుతండా(మిర్యాలగూడరూరల్), జనవరి 3 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారుల నుండి నిర్దేశించిన కౌంటర్ల ద్వారా అధికారులు దరఖాస్తులు స్వీకరించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం జంకుతండాలో ఆమె మాట్లాడుతూ ప్రతి వందకుటుంబాలకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకునేందుకు అధికారులకు సహకరించాలన్నారు. లబ్దిదారులకు అవసరమైన దరఖాస్తులను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందని, జీరాక్స్ పత్రులను వినియోగించవద్దని, రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకునే వారు తెల్లకాగితంపై తమ పూర్తి వివరాలతో సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల్లో లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటు



చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ జూలకంటి వెంకటరెడ్డి, విద్యుత్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్, ఎఇ ఉమ, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, సర్పంచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి జీవితం ఆదర్శనీయం

*మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త*



తొలి మహిళా ఉపాధ్యాయుని సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే జీవితం ఆదర్శనీయమని పిడిఎస్ రాష్ట్ర బాధ్యులు ఇందూరు సాగర్, టిఎస్‌యూజిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు అన్నారు. సావిత్రిబాయి 193వ జయంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా విద్య, కుల వివక్ష, వితంతు వివాహాలను ప్రోత్సాహించిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని గ్రంధాయలంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళియాదవ్, శ్రీరాములు, సురేష్‌యాదవ్, శేఖర్, హరి, పవన్‌కిరణ్, కుమార్, సుధాకర్, పావని, హరిత, సుమలత, గాయత్రి, అశ్విని తదితరులు పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంల ో..మిర్యాలగూడ పట్టణంలోని ఎస్‌టి బాలికల హాస్టల్‌లో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్రా సైదానాయక్ అన్నారు. ఆయన వెంట జగన్‌నాయక్, శ్రీకాంత్,మోహన్, కార్తీక్, హారిక, సింధూ, స్వాతి, ప్రసన్న, అనిత, శిరీష, అనూష, పావని, మధులున్నారు.

# టిఎన్‌జిఓల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

*మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ, మార్కెటింగ్‌శాఖ అధ్యక్షులు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని మార్కెట్‌యార్డు అవరణలో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ ఉద్యోగుల సెంట్రల్‌ఫోరం ఆధ్వర్యంలో ఆయనను శాలువాలు కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానుబంధరంగాల్లో మార్కెటింగ్‌శాఖ కీలకమని, వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, భద్రత, మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా పారదర్శకంగా సేవలందించాలన్నారు. దేశానికి పట్టెడు అన్నం పెట్టె రైతన్నలే ప్రత్యక్ష దైవాళ్లన్నీ, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించకుండా స్నేహపూర్వకమైన సేవలందించాలన్నారు. మార్కెట్‌యార్డుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరస్పర సమన్వయ సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో రైతులకు, రైతు కుటుంబాలకు విద్య, వైద్యం సకాలంలో అందించేలా కృషి చేయాలన్నారు. సెంట్రల్‌ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిలుక నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ గతంలో రైతులు తమ ధాన్యం విక్రయ సమయంలో మిల్లర్లతో పలు ఇబ్బందులుపడ్డారని, వాటిని అధిగమించేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులు తమ ఉత్పత్తులకు గిట్టు ధర లభించకుంటే మార్కెట్ గోదాముల్లో ధాన్యాన్ని నిల్వ చేసి 90 రోజుల పాటు ఎలాంటి వడ్డీ లేకుండా 75శాతం నగదు పొందవచ్చునన్నారు. రైతుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా బిఎల్ఆర్ తమ సహకారం అందించాలన్నారు.



మార్కెటింగ్‌శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. 2008లో కోటి రూపాయలతో ప్రారంభమైన అవంతీపురం మార్కెట్ ప్రస్తుతం 30కోట్ల వార్షిక ఆదాయానికి చేరవ కావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్రకార్యదర్శి ముక్రమ్, జిల్లా అధ్యక్షులు బాలిశెట్టి మధుబాబుగౌడ్, జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్, నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, రవితేజ, నాగునాయక్, మహేందర్‌రెడ్డి, మార్కెటింగ్ కార్యదర్శి శ్రీధర్, అసిస్టెంట్ సెక్రటరీ గిరిప్రసాద్, సూపర్‌వైజర్లు దైద సైదులు, సుజాత, ఉమ, సిబ్బంది పురం రవి, లింగయ్యయాదవ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బోధనా సామగ్రి పంపిణీ

*త్రిపురారం,3జనవరి,ప్రభాతవార్త:*



ప్రముఖ సామాజిక సేవా సంస్థ కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం బోధనాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మెండే వెంకట్ మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా త్రిపురారం, చెన్నాయిపాలెం,నీలాయిగూడెం, పెద్దదేవులపల్లి,దుగ్గేపల్లిలోని 250మంది పదవ తరగతి విద్యార్థులకు బోధన సామగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నిరుపేద విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంట ంఎదన్నారు. విద్యార్థులు దాతల సహకారాన్ని వినియోగించుకుని పట్టుదలతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేవిధంగా కృషి చేయాలని అన్నా రు. మార్చిలో జరిగే పదోతరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, మహేష్,ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, కందుకూరి బాబురావు, రామావత్ రవి నాయక్, ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ,తదితరులు ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి

*కొండమల్లేపల్లి 03 ప్రభాతవార్త*

సంఘ సేవకురాలు మరియు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ బాలికల గురుకుల పా ఠశ ాలలో ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు గొప్ప స్థాయిలో ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతున్నారంటే దానికి కారణం విద్యనే అని స్త్రీల



విద్యాభివృద్ధికి వారి హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. తన భర్త జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సావిత్రిబాయి పూలేను విద్యార్థినిలు స్ఫూర్తిగా తీసుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు నర్సింహ, మండల అధ్యక్షుడు గనిమళ్ల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి సంజీవకుమార్, దేవకుమార్, గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం,3జనవరి,ప్రభాతవార్త:*



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందించేందుకు ఉద్దేశించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్పీటిసి ధనావత్ భారతి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పలుగుతండా, బడాయిగడ్డ, కంపసాగర్, అప్పలమ్మగూడెం గ్రామాలలో టీం లీడర్లు తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ ,ఎంపిడివో ధూపాటి భిక్షం రాజు,మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సత్యప్రభల ఆధ్వర్యంలో అధికారుల బృందం లబ్దిదారులనుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధనవత్ సుశీల్ నాయక్, పానుగోతు సంతోష్,ధనావత్ బాజు,దాసరి అదవయ్య,ఏఈలు రవీందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఏపివో శ్యామల,ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ఏఈవోలు స్వాతి, క్రాంతి, నాగరాజు, స్వాతి, తదితరులు ఉన్నారు.

## కొర్రోని తండా, డిఎం కుంట గ్రామాలకు మట్టి రోడ్డు వేయించిన ఎంపిపి

**కొండమల్లేపల్లి 03 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కొర్రోని తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ ప్రజలు తమ వ్యవసాయ పనులకు వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎవరు స్పందించలేదని రహదారి సరిగా లేక చాలా ఇబ్బందులకు గురవుతూ ఉన్నామని రెండు గ్రామాల ప్రజలు కలిసికట్టుగా వెళ్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు ప్రజల సమస్యలు విని వెంటనే స్పందించి రెండు గ్రామాల ప్రజల సౌకర్యార్థం కొరకు కొర్రోని తండా నుండి డిఎం కుంట వరకు తమ సొంత నిధులతో సుమారు మూడు కిలోమీటర్ల వరకు మట్టి రోడ్డును వేయించడానికి అంగీకరించి మట్టి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించారు. రెండు గ్రామాల ప్రజల రహదారి సమస్యను తీర్చిన ఎంపిపి దంపతులకు రెండు గ్రామాల ప్రజలు యువకులు పెద్ద ఎత్తున ఎంపిపి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొర్రోని తండా సర్పంచ్



రామునాయక్, ఉప సర్పంచ్ లతా పాండు నాయక్, మాజీ సర్పంచ్ లాల్‌సింగ్ నాయక్, గణేష్, భీమా, కొమ్మ నాయక్, మాన్సింగ్, లక్ష్మీపతి, మోతియా నాయక్, పాండు నాయక్, నరేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

## ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**




ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం గంధమల్ల, వీరారెడ్డి పల్లి గ్రామాల్లో ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా గెలిచిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చెప్పిన ఐదు గ్యారంటీలను కూడా అమలు చేస్తామని అన్నారు. అందుకోసమే దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు, ఇట్టి దరఖాస్తులను రేషన్ కార్డు ఉన్న, లేకున్నా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాబోయే కాలంలో ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని, ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణధికారి సిహెచ్.కృష్ణారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జినుకుల శ్యాంసుందర్, తహసిల్దార్ దేశా నాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, బోళ్ల కనకలక్ష్మి, మోహన్ బాబు నాయక్, సర్పంచు జక్కుల శ్రీవాణి, వెంకటేష్ యాదవ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు కుంభం వెంకటేష్, బొత్త దయానంద్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు షగర్ల పరమేష్ యాదవ్, ఎలగల వెంకటేశ్వర్లు, కిరణ్ స్వామి, కుమార్, జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్ల చేతుల మీదుగా మృతురాలి కుటుంబానికి బింగి కరుణాకర్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన కోల కరుణాకర్ తల్లి మరణించగా బుధవారం కుటుంబానికి చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు భింగి కరుణాకర్ తన సహాయ నిధి నుండి రూ.2500 బుధవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా కోల కరుణాకర్‌కు రూ.2500 ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాత దంపతులను సన్మానించిన అయ్యప్ప మాలదారులు

**కొండమల్లేపల్లి 03 ప్రభాతవార్త**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన బూడిద కవిత శ్రీనివాస్ దంపతుల సహకారంతో అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు అన్నదాత దంపతులను అయ్యప్ప మాలదారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, భూతరాజు సత్తయ్య, లక్ష్మయ్య, గోపి, గణేష్, జయశంకర్, శ్రీను, అయ్యప్ప మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**శాలిగౌరారం 03 ప్రభాతవార్త**




పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని శాలిగౌరారం జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లాల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం ఐదు గ్యారెంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు పేదలకు వరమని అన్నారు. పథకాల అమలులో సందేహాలు వద్దని అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. అనంతరం దరఖాస్తులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుధాకర్, ఆర్ఎస్ డబ్ల్యూ ఏఈ గంజి రాంబాబు, ఏఈఓ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఎంపిటిసిలు మాదగోని కవిత రామలింగయ్య, సర్పంచ్ షేక్ ఇంతియాజ్, ఉప సర్పంచ్ గుండ్లపల్లి సైదులు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### సూర్యాపేట వార్త

## శ్రీ లక్ష్మినర్సింహునికి వెండి హారతి ప్లేట్ బహుకరణ

**మఠంపల్లి జనవరి 3 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వామివారికి హారతి ఇచ్చేందుకు వెండిప్లేట్‌ను హైద్రాబాద్‌కుచెందిన చెన్నూరు సాహితి భర్త పవన్‌కుమార్‌లు రూ.20వేలతో 250గ్రాముల వెండి హారతి ప్లేట్‌ను బుధవారం ఆలయంలో అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావుకు కుటుంబసమేతంగా విచ్చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు విజయ్‌కుమార్, అర్చకులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మృతి చెందిన మహిళ

**నేరేడుచర్లటౌన్ జనవరి 3 ప్రభాతవార్త**

అనుమానాస్పదంగా ఇంటిలో మహిళ మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల మండలం తెల గరామయ్యగూడెంలో జరిగినట్లు ఎస్ఐ పరమేష్ బుధవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామపంచాయితీలోని తెలగ రామయ్యగూడెంలో సామగాని లీలమ్మ (80)ఇద్దరు కుమార్తెలు, ఒక కుమార్తె ఉంది. అందరికీ వివాహం జరగడంతో ఒంటరిగా నివనిస్తోంది. తెల్లవారుజామున నెల మాసికకు రావాలని చెప్పడం



కోసం కమ్మంపాటి పిచ్చయ్య వెళ్లి చూస్తే లీలమ్మ మృతిచెంది ఉంది. దీంతో పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఆమె పెద్ద కుమారుడు సోమగాని సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు కొండమల్లేపల్లి గ్రామంలో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ

**కొండమల్లేపల్లి 03 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పరిపాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్నామని గ్రామపంచాయతీ ఈఓ వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు యువకులు నేడు గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభయ హస్తం ప్రజా పాలన దరఖాస్తులు తీసుకుంటామని ప్రజలందరు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో తమ దరఖాస్తు పత్రాలను అందజేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# రేణికుంట గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తా

## -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో బుధవారం ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు. చారిత్రాత్మక, పోరాటాల గ్రామమైన రేణికుంటను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, బేగం పేట బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎంపీటీసీ బొడ్డుల మౌనిక నగేష్, జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, తహసిల్దార్ దామోదర్, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను పలువురు శాలువా, పూలమాలలతో సత్కరించారు. గ్రామ పొలిమేరలో దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామస్తులు డప్పు చప్పులతో ఊరేగింపుగా స్వాగతం



పలికారు. ర్యాలీగా వచ్చిన బీర్ల ఐలయ్య స్వాతంత్ర సమరయోధుడు చింతలపూరి రామ్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పద్మశాలి కులస్తులు చేనేత శాలువాతో సత్కరించారు.

## సావిత్రిబాయి పూలే జీవితం మహిళ లోకానికి ఆదర్శప్రాయం

రాజాపేట ప్రభాతవార్త:



భారతదేశంలో అణగారిన వర్గాల మహిళలకు అక్షర జ్ఞానాన్ని నేర్పి బడుగుల బతుకుల్లో వెలుగులు నింపిన సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని బుధవారం రాజాపేట మండల కేంద్రంలో నవభారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో స్త్రీ విద్యకు పునాదులు వేసి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. మహిళా లోకానికి ఆమె చేసిన కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవ భారత్ యూత్ అసోసియేషన్ రాజాపేట ఆధ్వరనంయలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోయ జాన్, కోయ ఉపేందర్, కోయ రాజు, పెద్దోళ్ల ప్రభాకర్, పెద్దోళ్ల శేఖర్, కోయ జహంగీర్, పెద్దోళ్ల కమలాకర్, పెద్దోళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఇరుముడి ప్రధానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రానికి చెందిన సంఘం మల్లేశం గురుస్వామి ఈశ్వర్ గురుస్వామి సంపత్ కన్నె స్వామిలు బుధవారం ఇరుముడి ప్రధానం చేసుకొని శబరికి బయలుదేరారు. చల్లూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ, అనిల్ గురుస్వాములు రాజాపేట శివాలయంలో ఇరుముడిని కట్టి పూజలు నిర్వహించారు. మొదటగా శివాలయంలో పూజలు చేసి ఇరుమడిని నెత్తిన పెట్టుకొని రాజాపేట ప్రనధాన వీధులలో ప్రదర్శనగా కుటుంబ సభ్యులు, భక్తులతో గ్రామ పొలిమేర వద్దకు వెళ్లి అక్కడి నుండి ప్రత్యేక వాహనంలో శబరికి బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాదపూజ చేసి పూజల్లో పాల్గొన్నారు. 41 రోజులపాటు నిత్యం భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి నామ స్మరణతో నిష్టతో ఉన్న ముగ్గురు మాలాధారణ భక్తులు శబరి మల శ్రీ స్వామివారిని దర్శించుకుని మాల వీరమణ చేస్తున్నట్లు చెప్పారు.

## పొట్టిమర్రి వైన్స్‌లో నగదు, మద్యం చోరీ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పొట్టిమర్రి కూడలి వద్ద ఉన్న అరుణాచలం వైన్స్‌లో నగదు, మద్యం చోరీ అయినట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం వైన్స్ యాజమాన్యం తరపున మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుధాకర్ రెడ్డి వివరాలు తెలిపారు. మంగళవారం రాత్రి 10 గంటలకు ఎప్పటిలాగే మద్యం దుకాణాన్ని మూసివేయగా బుధవారం ఉదయం షట్టర్ పగులగొట్టిన విషయాన్ని గమనించిన మాధవరెడ్డి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మద్యం బాటిల్లు నగదు మొత్తం విలువ రూ. 4,21,000 ఉంటాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. చోరీ జరిగిన మద్యం షాపును యాదగిరిగుట్ట ఏసీపీ శివరాం రెడ్డి, యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి పరిశీలించారు. ప్రత్యేక క్లూస్ బృందం, డాగ్ స్వేడ్ బృందం కీలక ఆధారాలు సేకరించారు. వైన్స్ వద్ద ఏర్పాటు చేసిన సిసి ఫుటేజిని ఎస్ఐ సుధాకర్ రెడ్డి పోలీస్ బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి చెప్పారు. త్వరలో కేసును చేదించనున్నట్లు ఆయన చెప్పారు. కాగా మద్యం దుకాణంలో రూ. 4లక్షల నగదు ఉందని, అట్టి నగదు చోరీకి గురైందని యాజమాన్యం ఫిర్యాదులో పేర్కొనడం పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## చల్లూరులో గడప గడపకు అయోధ్య అక్షింతలు పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం, చల్లూరు గ్రామంలోని శ్రీ శివశంకర పార్వతి దేవాలయం నుండి బుధవారం స్వామివారి సేవలో అయోధ్య స్పర్శ అక్షంతలు, హనుమాన్ ధ్వజం ఆహ్వాన పత్రిక, చిత్రపటం ప్రతి గడప గడపకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య శిక్షక్‌లు గణపురం నితిన్, మహేశ్వరం, చంద్రశేఖర్, మండల. కమిటీ తమ్మలి విజయ్, బూరెలా శ్రీనివాస్, ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వంచ స్నేహలతారెడ్డి, గణపురం రాములు, మహేశ్వరం, గణేష్, డాక్టర్ సుధాకర్, ఆంజనేయులు, వల్లూరి స్వామి, గణపురం ఈశ్వరయ్య, ప్రదీప్, భరత్, సాగర్, ఉచ్చంతల రాజు స్వామి, గుంటి నరేష్ స్వామి, మూల శ్రీను, ఉచ్చెంతల శివ, సాయి, ఆలయ పూజారి శంకు భద్రప్ప, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి

వార్త

## ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరిన తుర్కపల్లి స్వాములు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీ అయ్యప్ప స్వాములు బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పెండెం శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఇరుముడిని కట్టుకొని స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు. శబరి యాత్రకు బయలుదేరిన స్వాములలో పత్తిపాటి ఆనంద్ కుమార్, నవీన్ కుమార్, పుట్ట ఆంజనేయులు, మడిగ వెంకట స్వామి, రాజేష్, బండారి కనకరాజు, పెద్దిరాజు, రాము, పెండెం గణేష్, వేణు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామపంచాయతీ క్యాలెండర్‌ను సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొక్కుల పాపిరెడ్డి, సొక్కుల బాల్ రెడ్డి, రాళ్ల బండి సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, జాగిళ్ళపురం సతీష్, వార్డు సభ్యుడు కృష్ణ, దేశపాండ్య పెద్ద బాలయ్య, గుంటి రమేష్, అశోక్, దాసరి గురు శ్రీశైలం, శివ గురువు, అడ్వకేట్ నటేష్ రెడ్డి, దండబోయిన మల్లేష్, దాసరి మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బోజు చంద్రమౌళి చారి అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి మిత్రులు అందరూ కలిసి రూ. 40వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబాన్ని పరావర్శించి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు వంగ రాజిరెడ్డి, అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, దొనికెన వెంకటేష్, వంగ దయాకర్ రెడ్డి, వేలిదే కనకరాజు, బచ్చు నాగరాజు, ఆరే నరసింహులు, వడ్లబాల్ లింగం, తుర్కపల్లి చారి, గౌండ్ల సంతు, దుర్గయ్య, బాలకృష్ణ, వట్టిపల్లి కృష్ణ, కావలి రమేష్, కిషన్, హుస్సేన్, రత్నాల వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు

## -ఓపెన్ ఐస్ సొసైటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు, బియ్యం పంపిణీ



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 3 ప్రభాతవార్త**

ఓపెన్ ఐస్ సొసైటి స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా బుధవారం ఎన్ఎస్‌పి క్యాంప్‌లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమం(జిప్సి ఆర్ఫాన్ చిల్డ్రన్ హోమ్)లో నూతన సంవత్సరం వేడుకలను చేసి అక్కడి విద్యార్థులచే కేక్ కట్‌చేయించి పంచిపెట్టడం జరిగింది. అలాగే జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమ నిర్వాహకులై న ధన్‌పాల్ చిన్ని దంపతులకు 100 కేజీల బియ్యాన్ని సొసైటి సభ్యులు అందించారు. సొసైటి ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంనుంచి 21 సంవత్సరాల క్రితం ఇక్కడకు వచ్చి ధన్‌పాల్ చిన్ని దంపతులు అనాధ పిల్లల ఆశ్రమం నడపడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ ఆశ్రమంలో ఉన్న20మంది అనాధ పిల్లలకు ఓపెన్ ఐస్ సొసైటి భవిష్యత్‌లో అండగా ఉంటుందని తెలియజేశారు. ఇలాంటి ఆశ్రమానికి సహాయం చేయడానికి ఎవరైనా దాతలు ము ందుకు వచ్చి ఆశ్రమంలో 10 మంచాలకు కావలసిన పరుపులు అందజేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు సులువ చందు, బొల్లం వెంకటేశ్వర్లు, పిల్లి శివశంకర్, కోడిమెల లక్ష్మణ్, వల్లభదాసు కృష్ణ, దగ్గుపాటి రమేష్, పట్టేటి శ్రీకాంత్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిష్ణుసహస్రనామపారాయణములు

**మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణుస హస్ర నామ పారాయణములు, వస్త్రాలంకరణ సేవాఉత్సవం, పంచామృత అభిషేకములు, అష్టోత్తరశతనా మాలతో కుంకుమా ర్చనలు, 18వభాగం తిరుప్పావైపాశురపఠనం, ప్రవచనములు, సమ స్తహారతులు, దైవనామస్మరణలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహ నకృష్ణమాచా ర్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదే వాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

## - ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

**మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త**

మండలంలోని హేమ్లతండాలో బుధవారం జరిగిన ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని అభివృద్ధి చెందాలని కోరారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీల పథకాల గురించి, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, సర్పంచ్ భూక్య భిక్షం, జిపి కార్యదర్శి కామిశెట్టి నాగేంద్రబాబు, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, ఎంపిఓ వీరయ్య, మండల వ్యవసాయధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, విద్యుత్ ఏఈ ఆర్.వెంకటేశ్వరరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్, ఏపిఎం శ్రీనివాస్, ఈసి సందీప్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకన్నతోపాటు అన్నిశాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతిని దులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇంటింటా అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ

**నేరేడుచర్లటౌన్ జనవరి 3 ప్రభాతవార్త**



అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా కలశాలలో పంపించిన అక్షింతలను రెండవరోజు బుధవారం ఇంటింటా పంపిణీ చేపట్టారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో మండలంలోని గ్రామాలలో గ్రూపులుగా ఏర్పడి అక్షింతలపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అక్షింతలతోపాటు రామమందిరం చిత్రపటం వివరాలతోకూడిన కరపత్రాన్ని అందజేస్తున్నారు. అక్షింతలు పంపిణీ చేసేవారు జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ గృహాల ముందుకురాగా గృహస్తులు వారికి స్వాగతం పలుకుతూ సంప్రదాయసిద్దంగా భక్తిశ్రద్దలతో అక్షింతలు స్వీకరిస్తున్నారు.

## విద్యాబివృద్ధికి కృషి చేయాలి

**మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త**

స్థానిక మండల వనరులకేంద్రంలో బుధవారం జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణసభలో మండల విద్యాధికారి సైదానాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సంఘాల భాధ్యులు ఎం.నాగేశ్వరరావు, శ్రీనివాస్,ఏడుకొండలు, సుధాకర్, దస్తగిరి, వీరస్వామి, రిచర్డ్ నర్సింహారావు, నారపురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, హేమలత, జానకిరామ్, కామ్ హమీదా, వెంకటేశ్వర్లు, శాంతి,రత్నకుమారి, నాగమణి, విజయలక్ష్మి, నాగేంద్ర, జ్ఞానమంజరి, సైదమ్మ, మల్లీశ్వరితోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## దస్తావేజు లేకరుల సంఘం అధ్యక్షులుగా నక్క బాలుగౌడ్

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 3 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ దస్తావేజు లేకరుల స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పట్టణానికి చెందిన నక్క బాలుగౌడ్ ఎన్నికయ్యారు. మంగళవా రం సబ్ రిజి స్ట్రార్ కార్యా లయ ప్రాంగణంలో జరిగిన ఆ సంఘం ఎన్నికల్లో బాలుగౌడ్ అత్యధిక ఓట్లు పొంది ఘనవిజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా పోతుల దయ సాగర్, ప్రధా న కార్యదర్శిగా షేక్ మీరా, కోశాధికారిగా కాల్వ వీరేష్, సహాయ కార్యదర్శిగా షేక్ షాకీర్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నక్క బాలుగౌడ్ మాట్లాడుతూ దస్తావేజు లేకరుల స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడంతోపాటు వారి సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇదే వృత్తిని నమ్ముకొని పనిచేస్తున్న దస్తావేజు లేకరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు.ఎన్నికలకు ముందు సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విధంగా తప్పులతడకగా ఉన్న ధరణిపోర్టల్‌ను రద్దుచేసి పాత పద్దతిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వ్యవసాయభూములు రిజిస్ట్రేషన్ జరిగే విధంగా చూసి దస్తావేజులు, స్టాంప్‌వెండర్స్‌ను ఆదుకోవాలని దస్తావేజుల, స్టాంప్‌వెండర్లను ఆదుకోవాలని స్టాంప్‌వెండర్లు, దస్తావేజులసంఘం జిల్లా కోఆర్డినేటర్లుగా కాల్వ వెంకటేశ్వర్లు, ఎండి.హలీమ్, గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ అష్రఫ్ అలీ, షేక్ జానీపాషాలను ఈ సందర్భంగా ఎన్నిక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజులేకరులు ఆకుల సురేష్, సయ్యద్ జావిద్, రజాక్ బాబా, ఉదారి భద్రయ్య, శివ, షేక్ జానీబాబా, నబి, నరేష్, మహ్మద్ జానీ పాషా, జానీ, జడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఇందిరాల జ్యోతి

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 3ప్రభాతవార్త**




తొలి మహిళ ఉపాధ్యాయురాలు, మహిళ చైతన్యం కోసం పోరాడిన సావిత్రిభాయి పూలే 193వ జయంతిని హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో బిసి మహిళ సంక్షే మం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు ఎంపికలో భాగంగా మండలంలోని లింగగిరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిరాల జ్యోతికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డ్‌ను రాష్ట్ర మహిళ శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క, బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అ ధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర యంలో అందించారు. ఆమెకు అవార్డ్ రావడంపట్ల లింగగిరి కాంప్లెక్స్ చైర్మన్ పెండెం శ్రీనివాస్, హెచ్ఎం సామల వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# సి.డబ్ల్యు.సి హమాలీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

నేరేడుచర్లటౌన్ జనవరి 3 ప్రభాతవార్త



సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్లలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ హమాలీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ కార్మికులు ఎగుమతి దిగుమతి చేస్తున్న ప్రభుత్వ ఉదో ్యగులుగా గుర్తించకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలైన గిడ్డంగుల్లో పని చేసి ప్రభుత్వానికి, వ్యాపారస్థులకు లాభాలు తెచ్చే హమాలీలకు పనిదినాలు కుదించుటం, సీజనల్‌గా పనిఉండటంవల్ల హమాలీలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నె ెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు చెందిన హమాలీలకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. బోనస్, పండుగ అలవెన్స్‌లుపెంచాలని డిమాండ్ చేశారు. రెండేళ్లకొకసారి రాష్ట్రస్థాయిలో జరిగే రేట్ల ఒప ్పదం అమలుచేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లు పెంచాలని కోరారు. ఇఎస్ఐ, పిఎఫ్‌వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా 80మంది సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్మికులు సిఐటియు యూనియన్‌లో చేరారు. ఈ సమావేశంలో సిఐటియు మాజీ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, నీలా రామ్మూర్తి, కొదమగుండ్ల నగేష్, కోడిరెక్క శ్రీను, సాంబయ్య, ఇంజమూరి పాపయ్య, నాగరాజు, నాగయ ్య, దేవోజి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన మహిళ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిభాయి పూలే

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 3 ప్రభాతవార్త



ఆనాటి సమాజంలో మూఢ విశ్వాసాల సంకెళ్లను త్రుంచి అణగారిన మహిళలకు విద్య అందించి వారి అభ్యున్నతికి కృషి చేసిన ధీరవనిత సావిత్రిభాయిపూలే అనిప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయవాణి అన్నారు. బుధవారం సావిత్రిభాయిపూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో సావిత్రిబ ాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో వివక్షత ను ఎదిరించి మహిళ చైతన్యానికి రూపమై సమాజంలో మహిళలకు సముచితస్థానం కోసం పోరాడిన వనిత సావిత్రిభాయిపూలే అన్నారు. ఆమె చూపిన బాటను ఆదర్శంగా తీసుకొని మహిళ ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు దీనారాణి, శ్రీదేవి, అస్మా, అరుణ, విజయలక్ష్మి, శైలజ, మున్నీబేగం, హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జనవరి 3 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయఅనువంశికధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనా రాయణ చార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడ్డివామి దగ్ధంపై పోలీస్ విచారణ చేయాలి

## - జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 3 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండంలోని లింగగిరిలో బిఆర్‌ఎస్‌పార్టీ గ్రామశాఖ అధ ్యక్షుడు కాసర్ల నాగేశ్వరరావుకు చెందిన 22 ట్రక్కుల గడ్డివామి దగ్ధం విషయంలో పోలీస్‌లు సమగ్ర విచారణ జరపాలని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గ్రామంలో వ్యవసాయ పొలాల సమీపంలో దగ ్ధమైన గడ్డివామిని ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రివేళ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులే గడ్డివామికి నిప్పు పెట్టారని ఆరోపించారు. దాదాపు రూ.2 ల క్షల గడ్డి మంటలకు ఆహుతైందని తెలిపారు. ఈ విషయంలో విచారణ జరిపి దోషులను శిక్షించాలని, బాధితునికి నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, బిఆర్‌ఎస్‌పార్టీ మండల ప్రధానకార్యదర్శి అబు ్దల్‌నబి, నాయకులు మునీర్, బాధితుడు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# చీకూరి లీలావతికి సావిత్రిభాయి పూలే అవార్డ్

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలం గోపా లపురం కు చెందిన విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు చీకూరి లీలావతికి రాష్ట్రస్థాయి సావిత్రిభాయి పూలే అవార్డ్ పొందారు. సావిత్రిభాయి పూలే 193వ జయంతి సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేస్తున్న మహిళలకు అవార్డ్‌లను ఇస్తున్న సందర్భంలో గ్రామీణ ప్రాంతాల్లో మహిళ చైతన్యం, బాలిక విద్య అభివృద్ధికోసం కృషి చేస్తున్నందుకుగాను రాష్ట్ర బిసి మహిళ సంఘం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు ఈ అవార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా చీకూరి లీలావతి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళ సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి పథకాలు అమలు చేయాలనికోరారు. మహిళలకు ఇస్తున్న పథకాలలో వితంతు, ఒంటరి మహిళ అనే పేర్లను మార్చి మరోవిధంగా పేరుపెట్టి గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా అవార్డ్ పొందిన చీకూరి లీలావతిని గోపాలపురం గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# అర్హులందరికీ న్యాయం చేస్తాం

మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాదారం గ్రామంలో బుధవారం జరిగిన ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో ఎంపిడివో మహ ్మద్ఇసాక్ హుస్సే న్ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించి న్యాయం చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాల గురించి, దరఖాస్తుల స్వీకరణ గురించి వివరించా రు. ప్రజాపాలన కార్యక్రమాన్ని



హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, సర్పంచ్ సోమనబోయిన సునీ త, జిపి కార్యదర్శి గురవారెడ్డి, డిప్యూటి తహసిల్దార్ నాగేశ్వరరావు, పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మంత్రి ప్రగడ శశిధర్, ఏపివో శైలజ, ఈసి కృష్ణమోహన్, విద్యుత్ సబ్ ఇంజనీర్ నజీర్, సిహెచ్‌వో కృష్ణయ్య, వ ్యవసాయాధికారి వీరనాగరాజు, అన్నిశాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలంతా పాల్గొన్నారు.

# బిఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

నేరేడుచర్లటౌన్ జనవరి 3 ప్రభాతవార్త



భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, మాతృమూర్తి సావిత్రిభాయి పూలే జయంతిని బుధవారం నేరేడుచర్లలో బహుజన్ సమాజ్‌పార్టీ మండల కమిటి ఆధ ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రదాన కూడలివద్ద ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో బిఎస్‌పి హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ రాపోలు నవీన్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ధనుంజయనాయుడు, సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు పారేపల్లి శేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బాలవెంకటేశ్వర్లు, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, సిపిఎం మండల కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, రాచకొండ అజయ్, అమరవరపు వెంకటేశ్వర్లు, కర్ర సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకులకు అన్నివేళల్లో గుర్తింపు :నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*కట్టంగూర్, జనవరి 3 (ప్రభాతవార్త)*

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్నవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కట్టంగూర్‌లో బుధవారం పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మాజీ జడ్పీటీసి,ఎంపిటిసి2 మాద యాదగిరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటే వ్యక్తి మాద యాదగిరి అన్నారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని మాద యాదగిరిని గజమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య,ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,పెద్ది యాదగిరిగౌడ్, గడుసు శంకర్‌రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు చెరుకు యాదగిరి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్‌గౌడ్, అయితగోని నారాయణ, గడుసు సుధీర్‌రెడ్డి,బూరుగు శ్రీను,దార బిక్షం,గట్టిగొర్ల సత్తయ్య,ముక్కాముల శేఖర్, మర్రి రాజు,మిట్టపల్లి శివ, చెరుకు సైదులు,రెడ్డిపల్లి స్వామి, గోశిక అంజన్‌కుమార్,ఐతగోని



నర్సింహ, కొంపెల్లి యాదయ్యగౌడ్,బండారు ఆనంద్, మేడి చిన్నబాబు, సోమగాని రామకృష్ణగౌడ్, యర్కల శేఖర్‌గౌడ్,ఐతగోని సైదులు, కానుగు లింగయ్య, మేడి విజయ్,మేడి నాగరాజు,దాసరి యాదగిరి,మద్దెల వెంకన్న, నిమ్మల సత్యనారాయణ, కాపుగంటి నరేష్,బుచ్చాల వెంకన్న, దాసరి సంజయ్ సాహు, గుండు పరమేశం, కానుగు శ్రీను,గుండు శేఖర్,చెరుకు శ్రీనివాస్, అంతటి రామకృష్ణగౌడ్, చెవుగోని కన్నయ్య,చెవుగోని వెంకన్న, చెవుగోని శంకర్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బూతుస్థాయిలో కేంద్రపథకాలు వివరించాలి:మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

*నకిరేకల్, జనవరి 3,(ప్రభాతవార్త)*

నకిరేకల్ కేంద్రమ్‌లోని శకుంతల ఫంక్షన్‌హాల్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ నకిరేకల్ నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశం అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహా అధ్యక్షతన జరిగింది. ఈయొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, విశ్వకర్మ యోజన తెలంగాణ కన్వీనర్ బూర నర్సయ్య గౌడ్ గారు వచ్చారు, సావిత్రి బాయిపూలె గారి జయంతి సందర్భంగా



వారి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నా వేల ప్రతి కార్యకర్త బూత స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను చేరేలా పని చెయ్యాలన్నారు కేంద్ర ప్రభుత్వం పెట్టిన పీఎం విశ్వకర్మ యోజన పథకం అర్హులు అయినా వారు అందరూ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బంధరవు లింగస్వామి, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత. విశ్వకర్మ యోజన కార్డినెటర్ డా.సమత, సీనియర్ సిటిజన్ సెల్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్ రావ్, మున్సిపాలిటీ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్, మండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు వెంకన్న, కొరివి శంకర్, కోరిళ్ల శ్రీను, పొట్లపల్లి నర్సింహా, తాటిపాముల శివ కృష్ణ,మాస శ్రీను. పాల్గొన్నారు.

## డిండిలో సావిత్రిబాయి పూలే జయంతి

*డిండి, జనవరి 3, (ప్రభాతవార్త)*

డిండి శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున దొంతినేని నరసింహారావు జూనియర్ కళాశాలలో ఆధునిక భారత మొదటి ఉపాధ్యాయురాలు, మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించిన సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే గారి జయంతి సందర్భంగా ఆమెకు చిత్రపటానికి ఎబివిపి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి గొరై కార్తీక్, నగర కార్యవర్గ సభ్యుడు పిల్లి సన్నిబాబు, వైస్ ప్రెసిడెంట్ ముద్దమల్ల అక్షయ్, ముద్దమల్ల అభి, అజయ్,సంతోష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**దొంతినేని కళాశాలలో...**సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను జాతీయ సేవా పథకం యూనిట్ -ఎ, యూనిట్-ఎఎ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఆడ పిల్లల చదువే సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందను ఆ సమాజంలో గల ఆడపిల్లల అణచివేతను ధైర్యంగా ఎదురు మొదటి




పంతులమ్మ ఎంతోమంది ఆడవారిని జాగృతం చేసిన సావిత్రిబాయిపూలే మహనీయురాలని కళాశాల ప్రిన్సిపాల్ తాడిశెట్టి నరసింహా విద్యార్థులకు వివరించారు. ఉన్న అవకాశాలు అన్నింటిని వినియోగించుకొని ఆడపిల్లలు ఉన్నత చేదు ముఖులను అభ్యసించి ఆయన ఆకాంక్షించారు.

## అందరికి అభయహస్తం....ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, జనవరి 3 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందజేయాలనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న "ప్రజాపాలన" కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని అందరికీ అభయహస్తం అందుతుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - ఎంపిపి

*నార్కట్‌పల్లి, జనవరి 3 (ప్రభాతవార్త)*




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేవిధంగా చూస్తామని నార్కట్‌పల్లి మండల ఎంపిపి సూనదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలం లోని జువ్విగూడెం గ్రామంలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో తహశీల్దార్ పద్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అక్షింతల పంపిణీ

*నార్కట్‌పల్లి, జనవరి 3 (ప్రభాతవార్త)*



శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "శ్రీ రామలల్లా ప్రతిష్ఠా అక్షింతల" పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలో కొనసాగుతుంది.శ్రీ రామ కరసేవకులు డా॥పాలువాయి భాస్కర్ రావు, శ్రీ వాసవి సేవా సమితి నాయకులు సరాబు శ్రీనివాస్, ధర్మజాగరణ మంచ్ మరియు మండల అయోధ్య అక్షింతల కార్యక్రమ నిర్వాహకులు సిగ స్వామి, శాపల్లి మధుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది.లక్షింతలు వితరణ చేయువారికి గ్రామస్తులు ఘనంగ ఆస్వాగతం పలికి మర్యాదలు చేస్తూ భక్తి శ్రద్ధలతో వారు అందిస్తున్న అక్షింతలను అందుకుంటున్నారు. కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సావిత్రి బాయి పూలే ఆదర్శం - మేడి హరికృష్ణ

*నార్కట్‌పల్లి, జనవరి 3 (ప్రభాతవార్త)*



దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శప్రాయురాలని యువజన సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అన్నారు.బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని గోప లాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. అనంతరం గురుకుల పాఠశాలలో 5వ తరగతి అర్హత పరీక్షకు సిద్ధమవుతున్న 4వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించి వారిని ప్రోత్సహించారు.సావిత్రి బాయి పూలే ఉపాధ్యాయురాలిగా అనేక సేవలందించారని, ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సమాజంలో విద్యార్థులు ఒక శక్తిగా ఏర్పడాలని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.వి.కె.దుర్గ, ఉపాధ్యాయులు, అన్నపూర్ణ, తులసి, భవాని, రవికుమార్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను కలిసిన నాయకులు

*నార్కట్‌పల్లి, జనవరి 3 (ప్రభాతవార్త)*

తెలంగాణ ఉద్యమ కారులు సంఘం రెడ్డి పృధ్వి రాజ్ యాదవ్, ప్రముఖ జర్నలిస్టు విఠల్ లు బుధవారం నార్కట్‌పల్లికి విచ్చేసిన సందర్భంగా పలువురు నాయకులు, తెలంగాణ అభిమానులు మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని వారితో ఉద్యమ సమయపు సంఘటనలపై, ప్రస్తుత పరిస్థితులపై ముచ్చటించారు.కార్యక్రమంలో నాయకులు మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, ఎట్టబోయిన మహేష్, బొబ్బలి లింగయ్య, బొబ్బలి గిరి, మేడబోయిన నాగరాజు, నడింపల్లి మల్లేష్, మట్టిపల్లి రాజు, పల్లగొర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో 1.72 లక్షల దరఖాస్తులు

### దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన కలెక్టర్





ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. ఈ నెల 6తో గ్రామసభలు ముగియనున్నాయి. డిసెంబర్ 28 నుండి బుధవారం వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో జిల్లా వ్యాప్తంగా 1.72 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. గ్రామసభలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం టీమ్ సభ్యులు గ్రామసభలను నిర్వహిస్తూ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బుధవారం జిల్లాలోని నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణను కలెక్టర్ పరిశీలించారు. గ్రామసభల రోజు దరఖాస్తులు ఇవ్వలేని వారు మరుసటి రోజు అందజేయవచ్చన్నారు. తెల్లరేషన్ కార్డు లేని వారి దరఖాస్తులను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనకు సంబంధించి రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి నమోదును అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల కొరత లేదని, ప్రతి ఒక్కరికీ దరఖాస్తులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సూర్యాపేట నుండి మిర్యాలగూడ వెళ్లే పల్లెవెలుగు బస్సును కలెక్టర్ తనిఖీ చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మహిళా ప్రయాణికులతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, 3 జనవరి, ప్రభాతవార్త:

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మైనంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కొర్ర రమేష్ స్మారక నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఆయన వెంట ఎంపిపి జాను యాదవ్, పిసిసి సభ్యులు టోర్నమెంట్ స్పాన్సర్ జాల నరసింహారెడ్డి, పిసిసి నాయకులు సిరాజ్‌ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, స్థానిక సర్పంచ్ దీప్లా నాయక్, మాజీ ఎంపిటిసి సీత్య నాయక్, అంటోనిగూడెం సర్పంచ్ అంజయ్య, ఉప సర్పంచ్‌లు వెంకట్, చిన్ననాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, ఎంపిటిసి బిక్కు నాయక్, నిర్వాహకులు విజయ్, తిరుపతి, రాంజి, సంతోష్, నరేష్, సుమన్, నగేష్, కుమార్, నవీన్, చందు, చందర్, తదితరులు పాల్గొన్నారు.





## అర్హులందరికీ అభయహస్తం గ్యారంటీలు

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, జనవరి 3 ప్రభాతవార్త

ప్రజాపాలనలో అభయహస్తం గ్యారంటీలు దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి పొందేలా అమలు చేస్తామని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లిలో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ అందరి ఆశీర్వాదంతో మీరు కోరుకున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. గడిచిన 10సంవత్సరాలో పాలనలో పేద వారికి ఒక్క రేషన్ కార్డులు, ఇండ్లు రాలేదని, రాష్ట్రంలో అధికారంలో వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షలకు పెంపు స్కీమ్‌లను అమలు చేశామని తెలిపారు. ప్రతి స్కీమ్‌లను ప్రతి ఒక్కరికి లబ్ధి పొందేలా అమలు చేస్తామని తెలిపారు. రేషన్‌కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మన ప్రభుత్వం మన కోసం పనిచేసే ప్రభుత్వమన్నారు. అనంతరం దుగినవెల్లిలో కాంగ్రెస్‌పార్టీ జెండాదిమ్మెను ఆవిష్కరించి జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, ఎంపిడిఓ పోరెడ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ముత్యాలమ్మ గూడెం సర్పంచి సుంకరబోయిన వెంకన్న, ఉపసర్పంచి నిమ్మనగోటి లింగస్వామి, పొలిశెట్టి వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఆటో డ్రైవర్లు బిక్షాటనతో నిరసన




ఆలేరు ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు ద్వారా ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లు టీపీటియు ఆటో యూనియన్ యాదాద్రి జిల్లా సెక్రటరీ శవ్వా సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయిలో డ్రైవర్ల అందరూ అన్ని ఆటో సంఘాలు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణం బుధవారం మెయిన్ రోడ్‌లో బిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, పెరవు రాములు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొరకొప్పుల అంజయ్య, ఎండీ.గౌస్, గాజుల చంద్రయ్య, ముప్పిడి మురళి, బెంజారం మల్లయ్య, శ్రీహరి, విజయ్, ఉపేందర్, నర్సింహులు, బిక్షపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా జీతాలు లేవు

### ఆలేరు పారిశుధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రెండు నెలలుగా జీతాలు, పిఆర్‌సిలు డబ్బులు ఇవ్వడం లేదు అంటూ బుధవారం రోజున తమ విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సానిటేషన్ సిబ్బంది, పలుమార్లు మున్సిపల్ చైర్మన్‌కు కమిషనర్‌కు విన్నవించుకున్న పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ.. నెల నెల కుటుంబ పోషణ కష్టంగా మారిందని, పిల్లల చదువుల ఫీజులు, ట్యూషన్ కట్టడం ఇబ్బందిగా మారిందని తెలిపారు.

**కమీషనర్ చక్రపాణి వివరణ**

రెండు రోజులో వారి జీతాలతో పాటు పిఆర్‌సి డబ్బులు కలిపి చెల్లిస్తానని హామీ ఇవ్వడం నిరసన విరమించితో తిరిగి విధుల్లో చేరారు.

## విద్యను పూర్తిగా ఉచితంగా అందించాలి : బీపీఎస్



భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

విద్యను పూర్తిగా ఉచితంగా అందించాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. బుధవారం పోచంపల్లి చౌరస్తా వద్ద సావిత్రిభాయిపూలె 195వ జయంతిని వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డుతూ.. నాటి సమాజంలో అసమానతలు కలిగిన సమాజంలో సమసమాజం కావాలని ఆకాంక్షించి అంటరాని తనాన్ని కులవివక్షతను విద్యకు విజ్ఞానానికి దూరంగా ఉంచిన వర్గాలను సమీకరించి విద్యతో చైతన్యం నింపాలని పాఠశాలలను ఈ భారతదేశంలో మొట్టమొదటిసారిగా జ్యోతిరావుపూలే, సావిత్రిభాయిపూలే దంపతులు నెలకొల్పారని అన్నారు. కావున వీళ్ళకు నివాళులు అర్పిస్తూ ఆమె స్పూర్తితో వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. విద్యను పూర్తిగా ఉచితంగా అందించాలని, విద్యాహక్కు చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నోముల గణేష్, మునుసూరి యాదగిరి, భరత్, భూషన్, కలమల్ల యాదగిరి, కొయ్యల నర్సింహా, కుక్క కుమార్, పేరాల సుధాకర్, అంకం పాండు, సీత సత్యనారాయణ, ఎం.రవి, బల్ల దుర్వాసులు, శిలువేరు బాలనర్సింహ్మ, దోర్నాల సంతోష్, పొనమోని శ్రీకాంత్, కందుకుంట్ల రమేష్, మునుకుంట్ల రాజు, దబ్బీకారి నగేష్, ఆటపాముల నాగేష్, జోగు శ్రీను, తండ రమేష్, తండ వెంకటేష్, ముషం మధు, చెరాల లింగయ్య, చింతల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండలానికి నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం బుధవారం అడిషనల్ డీసీపీ రవి కుమార్ చిర్రగూడూర్ గ్రామ సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పరిశీలించిన డీసీపీ రవి కుమార్ రామన్నపేట సిఐ మోతీరాంకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఎస్సై నాగరాజు ఉన్నారు.

